RNI NO .TGTEL/25/A4366

హనుమకొండలో 15 ఏళ్ల బాలుడు అదృశ్యం -పోలీసులు గాలింపు



3 లో

# తెలుగు గళం

సామాన్యుల గుండె చప్పుడు   జాతీయ తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
E69 NEWS ,తెలుగు గళం దినపత్రికలో
పని చేయుటకు నియోజకవర్గాలవారీగా
విలేకరులు కావలెను వాట్సాప్ నెం:
9959812941-9949356387

PUBLISHED: TELANGANA   సంపుటి : 01   సంచిక :72   సోమవారం 16ఫిబ్రవరి 2026   ఎడిటర్: రాయపర్తి భాను ప్రసాద్   పేజీలు: 08   వెల :05/-

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికి రాజ్యసభ..?

### సీఎం రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్

- రాజ్యసభలో సుదర్శన్ రెడ్డి అవకాశాలు
- కాంగ్రెస్ హైకమాండ్ ప్లాన్
- అజారుద్దీన్ మంత్రి పదవి గండం
- ఎమ్మెల్సీ రేస్ పై సస్పెన్స్
- రాజ్యసభకు రెండు ఖాళీ స్థానాలు
- రాష్ట్రంలో వ్యూహాత్మక రాజకీయ మోడ్యుల్



2 లో

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో త్వరలోనే కీలక పరిణామం చోటు చేసుకోబోతోందా? మంత్రి అజారుద్దీన్‌ను పదవి గండం నుంచి గట్టెక్కించేందుకు సీఎం రేవంత్ రెడ్డి భారీ స్కెచ్ వేస్తున్నారా? పొలిటికల్ సర్కిల్స్ లో జరుగుతున్న చర్చ ప్రకారం అవుననే సమాధానం వస్తోంది. ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యూహ రచన చేస్తున్నారని ఈ దెబ్బతో ఇటు రాష్ట్రంలో ఎమ్మెల్సీ పదవుల భర్తీ, త్వరలో ఖాళీ కాబోతున్న రాజ్యసభ స్థానాల భర్తీకి మార్గం సుగమమం కానున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు తాజాగా ఓ ఆంగ్ల దినపత్రికలో వచ్చిన కథనం ఆసక్తిగా మారింది.

రాజ్యసభకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి?: తెలంగాణలో ఈ ఏడాది రెండు రాజ్యసభ స్థానాలు ఖాళీ కాబోతున్న సంగతి తెలిసిందే. బీఆర్ఎస్ సభ్యుడు కేఆర్ సురేశ్ రెడ్డి, కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ సింఘ్వీ వచ్చే ఏప్రిల్ లో పదవి విరమణ చేయబోతున్నారు.

## లంబాడా తండాలకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్



2 లో

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): హైదరాబాద్‌లోని బంజారా భవన్‌లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర సాధనలో లాంబాడా యువకులది కీలక పాత్ర అని గుర్తుచేశారు. తెలంగాణ పునర్:నిర్మాణంలో లంబాడాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు.

## హైదరాబాద్ విమానానికి బాంబ్ బెదిరింపు



2 లో

## చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం




2 లో

## దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా: సీఎం రేవంత్



2 లో

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీపై కల్వకుంట్ల కవిత సంచలన ప్రకటన



2 లో

## ఉగ్రవాద కుట్రలపై ఏటీఎస్ సర్జికల్ స్ట్రైక్



2 లో

## ఏప్రిల్ 22న తెరుచుకోనున్న కేదార్‌నాథ్ ఆలయం



2 లో

## "కోవా బన్" వ్యవహారంపై అసదుద్దీన్ ఒవైసీ ఫైర్



2 లో

# మెజార్టీ కోసం రేవంత్ మాస్టర్ స్కెచ్



- 116 మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన ఆధిక్యం
- 66 చోట్ల ఛైర్మన్ పీఠాలపై కాంగ్రెస్ కన్ను
- 7 కార్పొరేషన్లలో 3 గెలుపు - 3 చోట్ల హంగ్ ఉత్కంఠ
- హంగ్ మున్సిపాలిటీలపై ప్రత్యేక వ్యూహాలతో ముందడుగు
- ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల నేతలపై ఆకర్షణ ఆపరేషన్
- లోక్‌సభ వారీగా ఇన్‌ఛార్జ్ మంత్రుల నియామకం
- క్యాంప్ రాజకీయాలతో కౌన్సిలర్ల భద్రతపై ఫోకస్
- ఎక్స్‌అఫీషియో ఓట్లను పరిగణలోకి తీసుకున్న తుది లెక్కలు

మిగతా 2 లో

**న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్):**

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ సత్తా చాటింది. మెజార్టీ వార్డులు, డివిజన్లు దక్కించుకుంది. మట్నత్తం 116 మున్సిపాలిటీల్లో ఇప్పటికే 66 స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యంతో ఛైర్మన్ పీఠాలు దక్కించుకునేందుకు రెడీ అయింది. 7 నగర కార్పొరేషన్లలో మూడు దక్కగా.. మరో మూడు చోట్ల హంగ్ ఏర్పడింది. అవి కూడా దక్కించుకునేందుకు పావులు కదుపుతోంది. మున్సిపాలిటీల్లోనూ చాలా చోట్ల పీఠాలు దక్కించుకునేందుకు పక్కా స్కెచ్ వేస్తోంది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డే స్వయంగా రంగంలోకి దిగినట్లు తెలిసింది.

## కరీంనగర్ మేయర్ పోటీలో ఉన్నాం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన





న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో 30 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ కే మేయర్ పీఠం దక్కుతుందని అంతా భావించారు. కానీ చివరి నిమిషంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. "కరీంనగర్ మేయర్ పీఠం ఎవరిదో నేడు తేలిపోతుంది..

## 15ఏళ్ల ప్రేమ.. కారులో దొరికిన డెడ్ బాడీలు



న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): నోయిడాలో లాక్ చేసిన కారులో యువజంట డెడ్ బాడీలు దొరకడం కలకలం రేపిన సంగతి తెలిసిందే. ప్రేమికుల దినోత్సవం రోజునే జంట తుపాకీతో కాల్చుకుని మృతి చెందడం సంచలనంగా మారింది. ఈ ఘటనపై అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసులకు కీలక ఆధారాలు లభించాయి.

## పరిషత్ ఎన్నికలకు పరీక్షల గండం!



2 లో

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్):తెలంగాణలో ఎన్నికల జాతర కొనసాగుతోంది. గత డిసెంబర్ లో పంచాయితీ ఎన్నికలు 3 దశల్లో జరగగా.. ఇటీవల ఫిబ్రవరి 11న మున్సిపల్ ఎలెక్షన్స్ కూడా ముగిసాయి. అయితే తరువాత జిల్లా పరిషత్, మండల పరిషత్ ఎన్నికలు జరగాల్సి ఉండగా.. ఫిబ్రవరి చివరి వారం, మార్చి, ఏప్రిల్ లో వరుస పరీక్షల కారణంగా పరిషత్ ఎన్నికలు మరింత ఆలస్యం అయ్యే అవకాశం ఉంది. కాగా సాధారణంగా రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికలతో పాటే పరిషత్ ఎన్నికలు కూడా జరగడం ఆనవాయితీ. అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లపై ఇచ్చిన ఎన్నికల హామీ పెండింగ్ లో ఉండటం. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే 42% బీసీ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్ ఇచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రతిపక్షాలు, బీసీ సంఘాలు 42% బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు వచ్చాయి. మరోవైపు బీసీ రిజర్వేషన్లు ఇచ్చాకే గ్రామపంచాయితీ, పరిషత్, మున్సిపల్ ఎన్నికలకు వెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు.

ఈ మేరకు విపక్షాల సహాయంతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందింది. అయితే అది అక్కడితోనే ఆగిపోయిందని చెప్పుకోవాలి. బిల్లు ఆమోదం కోసం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వద్దకు ఫైలును పంపగా.. న్యాయసలహా అంటూ.. గవర్నర్ కేంద్రానికి పంపించారు.

## కాంగ్రెస్, సీపీఐ పొత్తుపై కేటీఆర్ స్పందన



న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కొత్తగూడెం కార్పొరేషన్ రాజకీయాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పొత్తులో ఉన్న కాంగ్రెస్–సీపీఐ మధ్య ఒప్పందం జరిగితే ఇబ్బందేం లేదని స్పష్టం చేశారు. సింగరేణి కార్మికుల ప్రయోజనాల కోసం కలిసి పనిచేద్దామన్నాం.. కాంగ్రెస్, బీజేపీ సింగరేణిని దోచుకుంటున్నాయని చెప్పాం.. ఏ కారణం చేత పొత్తుకు సీపీఐ ఒప్పుకుందో, ఏం ఒత్తిళ్లు ఉన్నాయో మాకు తెలియదని కేటీఆర్ అన్నారు.

హంగ్ వచ్చిన మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ నేతలు అరాచకాలు చేస్తున్నారు. బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ఎత్తుకెళ్లి ప్రలోభాలకు గురిచేస్తున్నారు. పోలీసులను, గుండాలన ఇళ్లకు పంపి బెదిరింపులకు గురిచేస్తున్నారు. అయినా ఎక్కడా బెదరకుండా బీఆర్ఎస్ కార్పొరేటర్లు, కౌన్సిలర్లు ధైర్యంగా ఉన్నారు. రాష్ట్రంలో ఇంకా కొన్ని మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు.

మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠంపై క్లారిటీ వచ్చిన విషయం తెలిసిందే. కాంగ్రెస్, సీపీఐ ఒక అవగాహనకు వచ్చాయి. మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను చెరో రెండున్నరేళ్ల చొప్పున పంచుకోవాలని నిర్ణయించాయి. మొదటి రెండున్నరేళ్లు సీపీఐకి, ఆ తర్వాత కాంగ్రెస్‌కు మేయర్ పీఠం దక్కనుంది.

# చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ అందించే పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఈ పథకం ద్వారా చేనేతలు, పవర్ లూమ్స్‌కు ఉచిత విద్యుత్ అందించనున్నారు. 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించనున్నారు. వచ్చే ఏప్రిల్ 1నుంచి ఈ ఉచిత విద్యుత్ పథకం అమలు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు మొదలెట్టింది. ఇప్పటికే అర్హుల ఎంపిక సైతం పూర్తి కాగా, ఏప్రిల్ 1న నుంచి నిబంధనల ప్రకారం ఉచిత విద్యుత్ కల్పించనున్నారు. ఈ పథకం ద్వారా హ్యాండ్‌లూమ్స్ కార్మికులకు నెలకు రూ.700 వరకు, పవర్ లూమ్స్ కార్మికులకు రూ.1800 వరకు విద్యుత్ ఖర్చులు ఆదా కానున్నాయని ప్రభుత్వం అంచనా వేసింది. మరోవైపు.. చేనేతలకు ఉచిత విద్యుత్ ఇచ్చే పథకానికి ఇటీవల కేబినెట్ కూడా ఆమోదముద్ర వేసింది. ఈ పథకం ద్వారా దాదాపు 4 లక్షల మంది లబ్ధిపొందనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 11 వేల వరకు మర మగ్గాలు ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది.

## దళితుడిని అధ్యక్షా అని పిలిచేలా చేశా: సీఎం రేవంత్

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మాట ఇచ్చి కేసీఆర్ తప్పాడు. కానీ తాము అలా చేయలేదు. దళితుడిని స్పీకర్ చేసి అధ్యక్షా అని పిలిచేలా చేశామని అన్నారు. దళితులకు నాలుగు మంత్రి పదవులు ఇచ్చాం.. స్పీకర్ పదవి ఇచ్చామని తెలిపారు. ప్రజా తీర్పును అవమానించేలా ఎవరూ మాట్లాడొద్దు.. నేనే రాజు.. నేనే మంత్రిని అని ఎక్కడా చెప్పలేదు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలకు తానే బాధ్యుడిని అని చెప్పానని గుర్తుచేశారు. గెలిస్తే పొంగిపోవడం.. ఓడిపోతే కుంగిపోవడం తనకు తెలియదని అన్నారు. వచ్చే నాలుగు ఏళ్లలో నా రాజకీయ ప్రస్థానానికి 20 ఏళ్లు ముగుస్తాయి.. వచ్చే 20 ఏళ్లు కూడా పేదల సంక్షేమం కోసం పనిచేస్తానని చెప్పారు. నల్లమలలో 20 ఎకరాల్లో సంత్ సేవాలాల్ పుణ్యక్షేత్రం నిర్మిస్తామని కీలక ప్రకటన చేశారు. వచ్చే సేవాలాల్ జయంతి నాటికి పుణ్యక్షేత్రం పూర్తి చేస్తామని అన్నారు.

## 15ఏళ్ల ప్రేమ.. కారులో దొరికిన డెడ్ బాడీలు

ఇద్దరి మధ్య విభేదాల కారణంగానే ప్రియుడు మొదట ప్రియురాలిని హతమార్చి తాను కాల్చుకున్నట్టు తేలింది. చనిపోయే ముందు మృతుడు సుమిత్ 32 తన కుటుంబ సభ్యులకు పంపిన సందేశంలో కీలక విషయాలను పేర్కొన్నాడు.



సందేశంలో.. నేను నా జీవితాన్ని ముగించబోతున్నాను. నా చావుకు కారణం ఆ రేఖనే. మా 15ఏళ్ల రిలేషన్‌షిప్‌లో ఆమె నన్ను పెళ్లి చేసుకుంటానని హామీ ఇచ్చింది. కానీ ఇప్పుడు మరో వ్యక్తి పెళ్లి చేసుకోబోతుంది. ఆమె నన్ను మోసం చేసినందుకే చనిపోతున్నా అంటూ పేర్కొన్నాడు. మెసేజ్ పంపిన అనంతరం సుమిత్ లాక్ చేసిన కారులో తన ప్రియురాలిని తుపాకీతో కాల్చి అనంతరం తాను ఆత్మహత్య చేసుకున్నాడు.

కారులో రెండు డెడ్ బాడీలను గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేశారు. మృతుల శరీరాల్లో బుల్లెట్ గాయాలను గుర్తించారు. ఇదిలా ఉంటే సుమిత్ ఢిల్లీకి చెందినవాడు కాగా రేఖ నోయినా ప్రాంతానికి చెందిన యువతి. గత పదిహేనేళ్లుగా వీరు ప్రేమలో ఉన్నారని, ఆ విషయం ఇరు కుటుంబాలకు తెలుసని మృతుల బంధువులు చెబుతున్నారు.

## ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీపై కవిత సంచలన ప్రకటన

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి.. తెలంగాణలో కొత్త రాజకీయ పార్టీ రాబోతున్నట్లు జాగృతి అధ్యక్షురాలు కవిత ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో వచ్చిన గ్రామ పంచాయతీ, మున్సినల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా వారు పోటీ చేయలేదు. కానీ మున్సిపల్ ఎన్నికల్లో మాత్రం కవిత అనుచరులు పలు మున్సిపాలిటీల్లో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కాగా త్వరలోనే రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు రాబోతున్నాయి. ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్సీ కవిత కీలక ప్రకటన చేశారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి అభ్యర్థులు బరిలోకి దిగబోతున్నారని ఆమె స్పష్టం చేశారు. అయితే, ఏ గుర్తుపై పోటీ చేస్తామనేది ఇప్పుడే వెల్లడించలేమని పేర్కొంటూ కవిత రాజకీయ వర్గాల్లో కొత్త చర్చకు తెరలేపారు.

ఈ ప్రకటనతో స్థానిక సంస్థల ఎన్నికల వేళ క్షేత్రస్థాయి రాజకీయాలు మరింత వేడెక్కడం ఖాయంగా కనిపిస్తోంది. సాంస్కృతిక, సేవా కార్యక్రమాలకే పరిమితమైన తెలంగాణ జాగృతిని ఇప్పుడు ప్రత్యక్ష ఎన్నికల బరిలోకి దించడం ద్వారా తన రాజకీయ వ్యూహాన్ని కవిత మరో స్థాయికి తీసుకెళ్లారు. కేవలం పార్టీ ప్రచారం కోసమే కాకుండా, స్వతంత్ర శక్తిగా గ్రామస్థాయిలో క్యాడర్‌ను బలోపేతం చేసుకోవడమే లక్ష్యంగా ఈ అడుగు వేస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయం ప్రధాన రాజకీయ పార్టీల సమీకరణలను ఏ విధంగా ప్రభావితం చేస్తుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# పరిషత్ ఎన్నికలకు పరీక్షల గండం!

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీలో ఆమోదం పొందిన ఆ బిల్లు పార్లమెంటులో కూడా ఆమోదం పొందాల్సి ఉండగా.. ఇప్పటివరకు అది ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. ఈలోపు రాష్ట్రంలో పంచాయితీ ఎన్నికల సమయం మించిపోవడంతో సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించమని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. మరోవైపు 42% బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులోనూ సుప్రీంకోర్టులోనూ పిటిషన్ దాఖలైంది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయని దాఖలైన పిటిషన్లపై కూడా విచారణ ఇంకా కొనసాగుతోంది. ఇక తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాల్సి రావడంతో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇరుకున పడింది.



న్యాయసలహా అనంతరం.. తమ పార్టీ తరపున బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించుకొని.. పంచాయితీ ఎన్నికలు, తర్వాత మున్సిపల్ ఎన్నికలు నిర్వహించింది సర్కారు. ఇంకా పరిషత్ ఎన్నికలు, జిహెచ్ఎంసి ఎన్నికలు మిగిలి ఉండగా.. వాటిని కూడా మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాల్సి ఉంది. లేదంటే 15వ ఆర్థిక సంఘం నుంచి రావాల్సిన రూ.498 కోట్ల నిధులు ఆగిపోయే అవకాశం కూడా ఉంది. అయితే ఇక్కడే అసలు చిక్కంతా ఉంది. పరిషత్ ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చి, ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయడానికి కనీసం 20 రోజుల సమయం అయినా పడుతుంది. కానీ ఈనెల 25 నుంచి ఇంటర్మీడియెట్ పరీక్షలు, మార్చి 14 నుంచి 10వ తరగతి పరీక్షలు.. ఆ తరువాత పలు పోటీ పరీక్షలు ఉన్న నేపథ్యంలో మార్చి 31లోగా ఎన్నికలు నిర్వహించడం దాదాపు అసాధ్యం అనే అనిపిస్తోంది.

ఈ సమయంలో ఎన్నికల షెడ్యూల్ రూపొందించడం అత్యంత కష్టమైనదిగా కూడా ఎలెక్షన్ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం. మరి జిల్లా, మండల పరిషత్ ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని సర్వత్రా ఆసక్తి వ్యక్తం అవుతోంది. త్వరలో జరగనున్న మంత్రివర్గ సమావేశంలో పరిషత్ ఎన్నికలే కీలక చర్చాంశనీయంగా మారనున్నట్టు సమాచారం. మరోవైపు పరిషత్ ఎన్నికల ఆశావాహులు కూడా తమ సాధ్యాసాధ్యాలపై లెక్కలు వేసుకుంటూ ఇప్పటి నుంచే ఓటర్లను మచ్చిక చేసుకుంటున్నట్టు తెలుస్తోంది.

# లంబాడా తండాలకు సీఎం రేవంత్ గుడ్ న్యూస్

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలోని అన్ని లంబాడా తండాలకు బీటీ రోడ్లు వేయాలని ఈ సందర్భంగా అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఇకనుంచి రోడ్లు లేకుండా రాష్ట్రంలో ఏ తండా ఉండకూదని అన్నారు. ప్రతీ తండాలో ప్రభుత్వ స్కూల్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. నాలుగు నెలల్లో 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానం పూర్తి చేసుకోబోతున్నానని సీఎం రేవంత్ రెడ్డి కీలక విషయం గుర్తుచేశారు. ఆలోపే తండాలన్నింటికీ రోడ్ల సౌకర్యం కల్పిస్తామని ప్రకటన చేశారు. లంబాడా యువకులు అందరూ కెరియర్‌ను గొప్పగా మల్చుకోవాలని సూచించారు. ఊర్లోనే ఉంటాం, వ్యవసాయం చేసుకుంటాం అనే ధోరణిని మైండ్‌లోంకి తీసేయాలని సూచించారు. గ్రూపు-1, గ్రూపు-2 ఉద్యోగాలు సాధించేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని, నచ్చిన రంగంలో రాణించేలా కృషి చేయాలని, అందుకు ప్రభుత్వం సంపూర్ణంగా మద్దతు ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక క్లారిటీ ఇచ్చారు. గత పదేళ్లలో లేని విధంగా లక్షలాది కొత్త రేషన్ కార్డులు, 50 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, ధాన్యానికి రూ. 500 బోనస్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో 8 ఏళ్లు అధికారంలో ఉంటుందని అన్నారు.

# ఉగ్రవాద కుట్రలపై ఏటీఎస్ సర్జికల్ స్ట్రైక్

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): విధ్వంసం సృష్టించేందుకు జరుగుతున్న ఉగ్రవాద కుట్రలను భగ్నం చేస్తూ ముంబై ఏటీఎస్ అధికారులు మహారాష్ట్ర రాష్ట్ర వ్యాప్తంగా భారీ సోదాలు నిర్వహిస్తున్నారు. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు కలిగి ఉండి, యువతను తీవ్రవాదం వైపు ఆకర్షిస్తున్నారనే పక్కా సమాచారంతో అధికారులు ఈ దాడులు చేపట్టారు. ఆదివారం తెల్లవారుజాము నుంచే యవత్మాల్, అహల్య నగర్ (అహ్మద్ నగర్) జిల్లాల్లోని మొత్తం 21 ప్రాంతాల్లో ఏటీఎస్ బృందాలు క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నాయి.

యవత్మాల్ జిల్లాలోని పుసాద్, ఉమర్‌ఖేడ్‌లలో 14 చోట్ల, అహల్యానగర్‌లో 7 చోట్ల ఈ సోదాలు కొనసాగుతున్నాయి. విదేశీ ఉగ్రవాద సంస్థలతో కాంటాక్ట్‌లో ఉంటూ, స్థానిక యువతను ఉగ్రవాద కార్యకలాపాల్లోకి దింపేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నట్లు ఏటీఎస్ గుర్తించింది. ఈ క్రమంలో అనుమానిత నివాసాల్లో కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఆపరేషన్ ద్వారా ఉగ్రవాద నెట్‌వర్క్‌ను ప్రాథమిక దశలోనే తుడిచిపెట్టాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. కాగా ఈ సోదాలపై ఏటీఎస్ అధికారులు అధికారికంగా స్పందించాల్సిన ఉంది.

## ఏప్రిల్ 22న తెరుచుకోనున్న కేదార్‌నాథ్ ఆలయం



న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): శీతాకాలం మంచు కారణంగా మూసివేసిన కేదార్‌నాథ్ ఆలయంపై కీలక ప్రకటన వెలువడింది. హిమాలయాల్లోని పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కేదార్‌నాథ్ ధామ్ దర్శనం కోసం వేచి చూస్తున్న లక్షలాది మంది భక్తులకు శుభవార్త అందింది. ఈ ఏడాది కేదార్‌నాథ్ ఆలయ ద్వారాలను ఏప్రిల్ 22వ తేదీ ఉదయం 8:00 గంటలకు తెరవనున్నట్లు శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ అధికారికంగా ప్రకటించింది. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం ఉఖిమఠ్‌లోని శీతాకాల గద్దీ స్థానమైన ఓంకారేశ్వర ఆలయంలో వేద పండితులు, అర్చకులు శాస్త్రోక్తంగా చర్చించి, గ్రహగతులను లెక్కించి ఈ శుభ ముహూర్తం ఖరారు చేశారు. కేదార్‌నాథ్ ద్వారాల ప్రారంభంతోనే ఉత్తరాఖండ్‌లో ప్రసిద్ధ చార్ ధామ్ యాత్ర సందడి మొదలుకానుంది. శీతాకాలం దృష్ట్యా గత ఆరు నెలలుగా మూసి ఉన్న ఆలయాన్ని తెరిచేందుకు అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఏప్రిల్ 22న ఉదయం వేద మంత్రోచ్ఛారణలు, మేళతాళాల నడుమ కేదార్‌నాథ్ భక్తులకు దర్శనమివ్వనున్నారు. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని అదే సమయంలో గంగోత్రి, యమునోత్రి ధామాల ద్వారాలు కూడా తెరుచుకోనుండటంతో భక్తుల రద్దీ భారీగా ఉండే అవకాశం ఉంది. యాత్రికుల సౌకర్యార్థం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు, రవాణా వసతులపై ప్రభుత్వం త్వరలోనే మరిన్ని స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేయనుంది.

## "కోవా బన్" వ్యవహారంపై అసదుద్దీన్ ఒవైసీ ఫైర్

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మేడారం జాతర సందర్భంగా చెలరేగిన "కోవా బన్" వివాదంపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నూలు నుంచి వచ్చిన వలీ అనే ముస్లిం చిన్న వ్యాపారిని లక్ష్యంగా చేసుకొని కొందరు యూట్యూబర్లు "ఫుడ్ జిహాద్" అంటూ వీడియోలు చేయడం, అన్ హైజీన్ ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో ప్రచారం చేయడం పట్ల ఆయన గట్టిగా స్పందించారు. ఒక చిన్న వ్యాపారి జాతర సమయంలో తన కుటుంబ పోషణ కోసం వస్తువులు అమ్ముకుంటుంటే, అతనిపై మతరంగు పులిమి వీడియోలు తీయడం అన్యాయమని ఒవైసీ పేర్కొన్నారు. "ఇది ఏమిటి? ఒక మనిషి పొట్టకూటి కోసం కష్టపడుతున్నాడు. ఇలాంటి వీడియోల వల్ల అతని కుటుంబమే కాదు, లక్షల మంది చిన్న వ్యాపారుల జీవనోపాధి దెబ్బతింటుంది. ఫుడ్ సేఫ్టీ సమస్య ఉంటే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలి గానీ, యూట్యూబ్‌లో డ్రామా చేసి మత విద్వేషం రెచ్చగొట్టడం ఎందుకు?" అని తన సోషల్ మీడియా ఖాతా వేదికగా ప్రశ్నించారు.

నిజంగానే ఫుడ్ హైజీన్ సమస్య అయితే ఫుడ్ సేఫ్టీ కమిషనర్ కు నివేదించాలని, కానీ వ్యూస్ కోసం సోషల్ మీడియాలో మతపరమైన వివాదాలకు పూనుకోవడం సమాజానికి మంచిది కాదని ఆయన స్పష్టం చేశారు. ఇటువంటి కంటెంట్ సృష్టించే యూట్యూబర్లు, ఇన్‌ఫ్లుయెన్సర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, చిన్న వ్యాపారులను టార్గెట్ చేసి మత విద్వేషం పెంచే ప్రయత్నాలను ఆపాలని డిమాండ్ చేశారు. ఒవైసీ ప్రకటనతో కోవా బన్ వివాదం మరింత చర్చకు దారితీసింది. సోషల్ మీడియాలో కూడా సామాన్య ప్రజలు పెద్దఎత్తున స్పందిస్తున్నారు. ఓ చిరు వ్యాపారిని ఇబ్బంది పెట్టడం ఏమిటని సదరు యూట్యూబ్ ఛానెల్ పై మండిపడుతున్నారు. అంతేకాదు ఏపీ మంత్రి నారా లోకేష్ కోవా బన్ చిరు వ్యాపారి షేక్ షావలికి మద్దతు తెలిపారు. త్వరలోనే వలిని కలిసి, కోవా బన్ టేస్ట్ చేస్తానని హామీ ఇచ్చారు.

## పట్టపగలే వ్యక్తి దారుణ హత్య.. గుడికి వెళుతున్న సమయంలో ఘటన



న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): జగిత్యాల పట్టణంలో వ్యక్తి దారుణ హత్య కలకలం రేపింది. అక్రమ సంబంధం వివాదమే ఈ హత్యకు కారణమని ప్రాథమిక సమాచారం. వివరాల్లోకి వెళితే.. జగిత్యాల పట్టణంలోని బైపాస్ వద్ద గల కరీంనగర్ డెయిరీ ఎదుట విశ్వనాథ్ అనే వ్యక్తిని బహిరంగంగా కర్రలతో దాడి చేసి హత్య చేసిన ఘటన ఆదివారం సంచలనం సృష్టించింది. జగిత్యాల రూరల్ మండలానికి చెందిన ఓ మహిళతో విశ్వనాథ్‌కు కొంతకాలంగా సహజీవనం చేస్తున్నట్లు సమాచారం. ఆ మహిళకు 12 సంవత్సరాల క్రితమే వివాహం జరగగా, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అయితే, ఆ మహిళ ఆమె భర్త దాడికి పాల్పడి హత్య చేసినట్లు భావిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా గుడికి వెళుతున్న సమయంలో, సాయి బాబా బైపాస్ వద్ద ఆటోలో వచ్చి కర్రతో దాడి చేసి విశ్వనాథ్‌ను హత్య చేసినట్లు స్థానికులు చెబుతున్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మెజార్టీ కోసం రేవంత్ మాస్టర్ స్కెచ్

మొదటి పేజీ తరువాయి

హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు చేజారిపోకుండా పకడ్బందీ వ్యూహంతో ముందుకెళ్లాలని సీఎం రేవంత్‌రెడ్డి.. మంత్రులకు సూచించినట్లు తెలిసింది. కాంగ్రెస్‌లో చేరేందుకు ఆసక్తి కనబరిచే ఇండిపెండెంట్ అభ్యర్థులు, ఇతర పార్టీల వారిని గుర్తించి వెంటనే పార్టీలో చేర్చుకోవాలని సీఎం దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. శనివారం (ఫిబ్రవరి 14) జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మున్సిపల్ ఎన్నికల రిజల్ట్, తదనంతర పరిణామాలపై మంత్రులతో సీఎం సమీక్షించారు. సరైన వ్యూహంతో హంగ్ ఏర్పడిన వాటిని కూడా దక్కించుకోవాలని సూచించినట్లు తెలిసింది.

విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు వ్యూహాలు అమలు కోసం.. ప్రతి లోక్‌సభ నియోజకవర్గాల కమిటీల ఛైర్మన్లుగా పార్టీ నియమించిన ఇన్‌ఛార్జి మంత్రితో పాటు మరో మంత్రి లేదా పార్టీ సీనియర్ నేతను ఇన్‌ఛార్జులుగా నియమించారు. వీరంతా తమ తమ పరిధిలోని హంగ్ మున్సిపాలిటీలను దక్కించుకోవడానికి కృషిచేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. కొన్ని మున్సిపాలిటీలో మజ్లిస్, వామపక్షాల కౌన్సిలర్ల ఓట్లు కీలకంగా మారాయి. దీంతో ఆయా కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో చర్చించే బాధ్యతలను అక్కడి ఇన్‌ఛార్జి మంత్రులు చూసుకోవాలన్నారు.

ఛైర్‌పర్సన్లు, మేయర్ల ఎన్నిక నేడు మధ్యాహ్నం జరగనుండగా.. అప్పటి వరకు కాంగ్రెస్ కౌన్సిలర్లతో పాటు, మద్దతిచ్చే వారిని వెంటనే క్యాంపులకు తరలించాలన్నారు. ఇప్పటికే క్యాంపులకు తరలించిన వారిని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. కొన్నిచోట్ల ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు వేసే ఓట్లు కీలకంగా మారాయి. ఈ నేపథ్యంలో వారి ఓట్లను పరిగణలోనికి తీసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ విధంగా మెజార్టీ స్థానాలు దక్కించుకునేందుకు రేవంత్ తన మార్క్ వ్యూహాలతో స్కెచ్ వేస్తున్నారు.

## జస్టిస్ సుదర్శన్ రెడ్డికి రాజ్యసభ?.. సీఎం రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీలో ఉన్న బలాబలాల మేరకు ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ తన ఖాతాలో వేసుకోవాలనే లక్ష్యంగా పెట్టుకుందని ఈ క్రమలో ఈ స్థానాల భర్తీపై కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటి నుంచే కసరత్తు మొదలు పెట్టినట్లు ఈ కథనం పేర్కొంది. ఈ రెండు స్థానాలు ఎవరికి ఇవ్వాలనే విషయంలో హైకమాండ్ పరిశీలనలు చేస్తుండగా ఒకటి జాతీయ స్థాయి, మరొకటి తెలంగాణ మూలాలు కలిగిన వ్యక్తికి ఇవ్వాలనే యోచనలో ఉన్నట్లు తెలిపింది. ఇందులో భాగంగా ఒక స్థానానికి గతేడాది ఇండియా కూటమి తరపున రాష్ట్రపతి బరిలో ఉన్న జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి, మరోక స్థానానికి తిరిగి అభిషేక్ సింఘ్వీ పేర్లను పార్టీ పరిశీలిస్తుండగా ఈ నేపథ్యంలోనే ఇటీవల ఢిల్లీ పర్యటన సందర్భంగా సుదర్శన్ రెడ్డి అభ్యర్థిత్వంపై సీఎం అధిష్టానం పెద్దలతో చర్చించారని పేర్కొంది. అయితే సుదర్శన్ రెడ్డి పోటీ చేసేందుకు సుముఖంగా ఉన్నారా లేదా అనే విషయం ఇంకా తెలియాల్సి ఉందని ఈ కథనం స్పష్టం చేసింది. అలాగే సుదర్శన్ రెడ్డితో పాటు సీఎం సన్నిహితుడు వేం నరేందర్ రెడ్డి పేరు సైతం రాజ్యసభ రేస్?లో ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది.

ఎమ్మెల్సీలపై సస్పెన్స్:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ అజారుద్దీన్ 2025 అక్టోబర్ 31న మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే చట్టసభల్లో ఎలాంటి ప్రాతినిధ్యం లేకుండానే అజారుద్దీన్ ను రేవంత్ రెడ్డి తన కేబినెట్ లోకి తీసుకున్నారు. దీంతో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఆరు నెలల్లో అంటే వచ్చే ఏప్రిల్ 30 నాటికి ఎమ్మెల్సిగానో లేదా ఎమ్మెల్యేగానో ప్రమాణ స్వీకారం చేయాల్సి ఉంటుంది. అలా చేయకుంటే మంత్రి పదవికి గండం ఏర్పడినట్లే. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా శాసనసభకు ఎలాంటి ఎన్నికలు లేకపోవడంతో ఇక ఎమ్మెల్సీగానే గెలవాల్సిన పరిస్థితి ఉంది. అయితే గవర్నర్ కోటా కింద ప్రొఫెసర్ కోదండరామ్, మీర్ అమీర్ అలీఖాన్‌ల పదవుల విషయంలో సుప్రీంకోర్టులో కేసు నడుస్తోంది. అయితే ప్రొ.కోదండరామ్, అజారుద్దీన్ ను ఎమ్మెల్సీగా నియమించాలని కేబినెట్ నిర్ణయించినా సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటం వల్ల ఈ విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. ఈ కేసును సుప్రీంకోర్టు వచ్చే మార్చి 19 వరకు వాయిదా వేసింది. ఆలోపు ఎమ్మెల్సీల ఎంపికకు అడ్డంకిగా తమ ఉత్తర్వులు లేవని గత విచారణలో సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

అజారుద్దీన్ విషయంలో కీలక నిర్ణయం:

ఎమ్మెల్సీలుగా నియమించుకోవచ్చని సుప్రీం తెలిపినా ఈ విషయంలో తుది తీర్పు ఎలా వస్తుందనే ఆందోళన మాత్రం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా ఉన్న టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, బల్మూరి వెంకట్‌లలో ఒకరి చేత కాంగ్రెస్ రాజీనామా చేయించి ఆయన స్థానంలో అజారుద్దీన్ కు మండలికి పంపించేలా కాంగ్రెస్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఎమ్మెల్సీగా రాజీనామా చేయబోయే వ్యక్తికి రాజ్యసభ ఆఫర్ చేసే అవకాశం లేకపోలేదనే చర్చ కూడా వినిపిస్తోంది. అజారుద్దీన్ కు మంత్రి పదవి అనేది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. దీంతో ఆయనకు పదవి గండం తప్పించే అంశంలో సీఎం తీసుకోబోయే నిర్ణయం ఆసక్తిగా మారుతోంది.

## హైదరాబాద్ విమానానికి బాంబ్ బెదిరింపు

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి మరోసారి బాంబ్ బెదిరింపు మెయిల్ రావడం స్థానికంగా కలకలం రేపుతోంది. ఆదివారం ఉదయం సింగపూర్ - హైదరాబాద్ విమానం లో బాంబు పెట్టినట్లు మెయిల్ రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం ల్యాండ్ అయ్యాక ప్రయాణికులను దింపేసి, విమానంలో తనిఖీలు చేపట్టారు. ఎక్కడ బాంబ్ లభ్యం కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ బెదిరింపు మెయిల్ ఎక్కడి నుంచి వచ్చింది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతేడాది డిసెంబర్ నుంచి నేటి వరకు అంటే రెండు నెలల వ్యవధిలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు 23 నకిలీ బెదిరింపు కాల్స్ వచ్చాయని అధికారులు వివరించారు. ఈ తరహా ఘటనలకు పాల్పడిన పలువురిని ఇప్పటికే గుర్తించి.. పోలీసులు అరెస్ట్ చేసినట్లు సమాచారం. మరికొంత మంది విదేశాల నుంచి ఈ-మెయిల్ ద్వారా ఈ బెదిరింపులకు పాల్పడినట్లు పోలీసులు దర్యాప్తులో బహిర్గతం కావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు షురూ

## కరీంనగర్ మేయర్ పోటీలో ఉన్నాం మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన ప్రకటన

న్యూస్ డెస్క్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు జరిగిన ఎన్నికల్లో 30 స్థానాల్లో విజయం సాధించిన బీజేపీ కే మేయర్ పీఠం దక్కుతుందని అంతా భావించారు. కానీ చివరి నిమిషంలో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఈ క్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో పెను సంచలనం సృష్టిస్తున్నాయి. "కరీంనగర్ మేయర్ పీఠం ఎవరిదో నేడు తేలిపోతుంది.. ఆ సీటును దక్కించుకునే రేసులో కాంగ్రెస్ పార్టీ ముందుంది" అంటూ ఆయన ధీమా వ్యక్తం చేశారు. మంత్రి చేసిన ఈ ఓపెన్ స్టేట్‌మెంట్ బీజేపీ, బండి సంజయ్ వర్గాల్లో గుబులు పుట్టిస్తుంది.

ముఖ్యంగా ప్రత్యర్థుల విమర్శలపై తనదైన శైలిలో స్పందించిన పొన్నం.. "మాది రాజకీయ పార్టీ, మేము ఖచ్చితంగా రాజకీయం చేస్తాం. ఇందులో దాపరికం ఏముంది?" అంటూ కుండబద్దలు కొట్టారు. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటామనే పూర్తి నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, కరీంనగర్ అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడి కొన్ని చోట్ల హంగ్ ఏర్పడిన తరుణంలో, మేయర్ పీఠం కోసం కాంగ్రెస్ పార్టీ అనుసరించబోయే 'పొలిటికల్ స్ట్రాటజీ పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

నేడు జరగనున్న మేయర్ ఎన్నిక కోసం కాంగ్రెస్ పావులు కదుపుతోంది. మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయంగా రంగంలోకి దిగి సమీకరణాలను చక్కదిద్దుతుండటంతో, కరీంనగర్ మేయర్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగురుతుందా? లేక విపక్షాలు ఏకమై షాక్ ఇస్తాయా? అన్నది ఉత్కంఠగా మారింది. రేపటి 'పట్టాభిషేకం' పర్వంలో అసలు 'కింగ్' ఎవరో తేలాల్సి ఉంది.

# హనుమకొండ జిల్లాలో 15 ఏళ్ల బాలుడు అదృశ్యం -పోలీసులు గాలింపు



తెలుగు గళం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి 15: హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండల పరిధిలో చదువుతున్న 15 ఏళ్ల బాలుడు అదృశ్యమైన ఘటన కలకలం రేపింది.చౌటుపర్తి గ్రామానికి చెందిన యెలగొండ హేమంత్ అనే బాలుడు ఈ నెల 14వ తేదీ రాత్రి హాస్టల్ నుంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయాడు.తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.అదృశ్యమైన బాలుడు జయగిరి గ్రామంలోని ఎంజేపీ స్కూల్ / బీసీ హాస్టల్‌లో 9వ తరగతి చదువుతున్నాడు.ఘటనపై సమాచారం అందుకున్న హసన్‌పర్తి పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ప్రారంభించారు.బాలుడి వివరాలు ఇలా ఉన్నాయి: హేమంత్ వయస్సు 15 సంవత్సరాలు. ఎత్తు సుమారు 4 అడుగుల 6 అంగుళాలు. చర్మం నల్లగా, ముఖం గుండ్రంగా ఉంటుంది. జుట్టు నల్లగా ఉంది. ముందుభాగంలోని పై దంతాలలో ఒక పన్ను విరిగినట్లుగా పసుపు రంగులో కనిపిస్తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. చివరిసారిగా బ్లాక్ ఫార్మల్ ప్యాంట్ మరియు పింక్ కలర్ ఫ్లవర్ ప్యాటర్న్ షర్ట్ ధరించి ఉన్నట్లు గుర్తించారు.బాలుడు అదృశ్యమైన ప్రదేశం జయగిరి గ్రామం, హసన్‌పర్తి మండలం, హనుమకొండ జిల్లా పరిధిలో ఉంది. ఎవరైనా బాలుడిని గమనించినట్లయితే వెంటనే హసన్‌పర్తి పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరుతున్నారు.

సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:

పి ఎస్ హసన్‌పర్తి: 8712685015

ఎస్ఐ హసన్‌పర్తి: 8712685097

బాలుడి ఆచూకీ తెలిసిన వారు వెంటనే సమాచారం అందించి కుటుంబ సభ్యులకు సహకరించాలని పోలీసులు ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఘనంగా నవ సమాజ స్థాపకుడు సద్గురు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి





తెలుగు గళం న్యూస్ జనగామ టౌన్: లాంబాడీ గిరిజనుల ఆరాధ్యదైవం, నవ సమాజ స్థాపకుడు సేవాలాల్ మహారాజ్ 287వ జయంతిని పురస్కరించుకుని జనగామ జిల్లా కేంద్రంలోని బంజారా సీనియర్ నాయకులు మూడ్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ శంకర్ నాయక్ స్వగృహంలో పెద్ద తండా ఎం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు, బంజారా ముద్దుబిడ్డ డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, మూడ్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ శంకర్ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య చందు నాయక్, భూక్య వాసు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జీవితం, ఆశయాలు, సేవలను స్మరించుకున్నారు.అనంతపురం జిల్లా గుత్తి మండలం రాంజీ నాయక్ తండాలో భీమా నాయక్, ధార్మినిబాయి దంపతులకు జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే సేవామార్గాన్ని అవలంబించారని తెలిపారు.గోర్ సమాజ్‌గా పిలువబడే బంజారా, లాంబాడీ సమాజాల జీవితాల్లో వెలుగునింపిన మహోన్నత వ్యక్తిగా ఆయన నిలిచారని కొనియాడారు. సుమారు 287 సంవత్సరాల క్రితమే నవ సమాజ నిర్మాణం కోసం, గిరిజన తండాల అభివృద్ధి కోసం సంచార జీవనాన్ని విడిచిపెట్టి స్థిర నివాసాలు ఏర్పరుచుకోవాలని పిలుపునిచ్చారని వివరించారు. గోర్ బొలి భాష అభివృద్ధి, లాంబాడీ సంస్కృతి పరిరక్షణకు మార్గదర్శకత్వం వహించి తన జాతిని మేల్కొల్పిన మహనీయుడని పేర్కొన్నారు.తండాల్లో “మన రాజ్యం మనమే పాలించాలి” అనే స్వయంపాలన స్ఫూర్తిని నూరిపోశారని గుర్తుచేస్తూ, తన జాతి హక్కులను కాపాడుకోవడం కోసం నిరంతరం పోరాటం చేయాలని ఆయన ఇచ్చిన పిలుపు నేటికీ ప్రాసంగికమని అన్నారు.అదేవిధంగా గత కొన్ని సంవత్సరాలుగా సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి 15న అధికారికంగా నిర్వహిస్తున్నప్పటికీ ప్రతి సంవత్సరం క్యాజువల్ సెలవుకే పరిమితం చేయడం గిరిజనులను నిరుత్సాహపరుస్తోందని అభిప్రాయపడ్డారు.జయంతి రోజున అధికారిక సెలవుదినంగా ప్రకటించాలని, లేకపోతే కనీసం గిరిజన ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులకు ఆన్‌డ్యూటీ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని 60 గిరిజన తండా గ్రామపంచాయతీల్లో అధికారికంగా జయంతి నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు.సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తగిన చర్యల ద్వారా నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బానోతు హరిలాల్, లకావత్ నరేష్ నాయక్, ధరావత్ నాగేందర్, ధరావత్ కీమా, ధరావత్ సొమ్లు, భూక్యా శివరామ్, కిషన్ దేవ్, భూక్య రఘు, దస్రు నాయక్, రామావత్ మీట్యా నాయక్, భూక్యా సావిత్రి, భూక్యా జ్యోతి తదితర బంజారా నాయకులు పాల్గొన్నారు.పెద్ద తండా గ్రామపంచాయతీ 7వ వార్డు మెంబర్ భూక్య రజిత రాజు నాయక్, 3వ వార్డు మెంబర్ దండు రాజు ముదిరాజ్, మాజీ ఉపసర్పంచ్ గుగులోతు కవిత వాలు నాయక్, ప్రభాకర్ నాయక్, భూక్య తిరుపతి, రాజేష్, విజయ్ కాంత్, రజినీకాంత్, గూగులోతు ప్రవీణ్, లచ్చినారి, భూక్యా విజయ్, గుగులోతు శ్రీకాంత్, గణేష్, బాలరాజు తదితరులు హాజరయ్యారు.

# ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి : సీపీఐ డిమాండ్



తెలుగు గళం న్యూస్ జఫర్గఢ్: జనగామ జిల్లా జఫర్గఢ్ మండలంలోని అలియాబాద్ రెవెన్యూ శివారులో 10వ సర్వే నంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) డిమాండ్ చేసింది. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ భూమిని సందర్శించినట్లు మండల కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు జువారి రమేష్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మండలంలోని అనేక గ్రామాలు, మండల కేంద్రంలో ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించబడి, రెవెన్యూ అధికారుల అండదండలతో పట్టాలు చేసుకొని చెలామణి అవుతున్నాయని ఆరోపించారు. మండల కేంద్రానికి సమీపంలోని 10వ సర్వే నంబరులో ఉన్న భూమిని అధికారులు తక్షణమే సర్వే చేసి హద్దులు నిర్ణయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు, ఇండ్ల స్థలం లేని వారికి భూమి కేటాయించి ఇండ్లు కట్టించే బాధ్యత తీసుకోవాలని కోరారు.ఇప్పటికీ అనేక మంది ఇండ్ల స్థలం లేని వారు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇళ్లు అందలేదని తెలిపారు.అలాగే ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్తున్న జర్నలిస్టులకు కూడా ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఆక్రమణలపై చర్యలు తీసుకోవాలని, లేకపోతే భూపోరాటాలకు దిగుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎం.డి. యాకుబ్ పాషా, పార్టీ మండల కార్యవర్గ సభ్యులు వడ్లకొండ సుధాకర్, రడపాక సత్తయ్య, డిహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షులు కలకోట ప్రభాకర్, మహిళా సమాఖ్య మండల నాయకులు ఎం.డి. నూరున్నిసా, కుక్కల శోభ, వేల్పుల పెద్దరాములు, మాజీ సర్పంచ్ ఉప్పునుతుల మల్లయ్య, ఎల్మకంటి రవి, జువారి భద్రమ్మ, కొంతం రాజు, ఎం.డి. కుద్దూస్, నక్కా భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు ఆర్థిక చేయూత నందించిన బిషప్ సగిలి ప్రకాష్

## - 795 మంది విద్యార్థులకు చెక్కుల పంపిణీ




తెలుగు గళం న్యూస్, ఖమ్మం రూరల్/ ఫిబ్రవరి 15, ఖమ్మం జిల్లా: ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఖమ్మం మెత్రాసన సేవా సంస్థ తరపున బిషప్ సగిలి ప్రకాష్ అందజేశారు. ఖమ్మం డయోసిస్ , ఖమ్మం డయో సిస్ సోషల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో బాల జ్యోతి రెమెడీల్ స్కూల్ . ఖమ్మం రూరల్ మండలం నందు బిషప్ శ్రీశ్రీ సగిలి ప్రకాష్ గారు ఆదివారం 795 మంది ఉన్నత స్థాయి విద్యనభ్యసిస్తున్న ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం ఉమ్మడి జిల్లా విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందజేసారు. ముఖ్యముగా ఎం బి బి ఎస్, బి ఫార్మసీ ,ఎం ,ఫార్మసీ , పాం డీ ,బిఈడి,ఇంజనీరింగ్, ఎంబీఏ, బీఎస్సీ నర్సింగ్, బిఎస్సి అగ్రికల్చరల్, పీజీ డిగ్రీ,, డి ఎం ఎల్ టి, ఎల్ ఎల్ బి , పీహెచ్డీ మరియు స్పెషల్ ఓరియంటల్ కోర్సు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ స్కాలర్షిప్లు అందజేసారు. ఈ సందర్భంగా మాట్లాడిన బిషప్ సగిలి ప్రకాష్ గారు విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నత విలువలను నేర్చుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదిగి దేశ, సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు, మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటుగా ఖమ్మం డయోసిస్ సేవా సంస్థ విద్య , వైద్య, సంక్షేమ రంగాలలో విశేషంగా సేవలు అందిస్తూ ఉందని అందులో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలియజేస్తూ, మంచిగా చదువుకొని తాము కూడా మరికొంతమందికి చేయూత నేచ్చేలా విలువలు నేర్చుకోవాలని, తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తించి భాధ్యతతో చదువుకోవాలని పిలుపు నిచ్చారు . ఉదయం 10గంటలకు ప్రార్థన చేసి విద్యార్థులను దీవించారు. తదనం తరం చెక్కులను పంపిణీ చేసారు. విద్యార్థులందరు ఖమ్మం మెత్రాసన సేవా కార్యక్రమాలను అభినందిస్తూ కృతజ్ఞతగా బిషప్ గారిని సన్మానించారు.





ఈ కార్యక్రమంలో వికార్ జనరల్ తప్పటి, శౌరి ,ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ .సూరేపల్లి ఐజాక్, బిషప్ సెక్రెటరీ ఫాదర్ తుడుం. విజయ్, సోషల్ సర్వీస్ డైరెక్టర్, ఫాదర్ దామల్ల .సురేష్. బోర్డింగ్ రెక్టర్ ఫాదర్ ఆరోగ్యం. ఫాదర్ శ్రీకాంత్, పాస్టర్ సెంటర్ డైరెక్టర్ ఫాదర్ కాకుమాను రాజు, ఫాదర్ సంపత్ మరియు నాయుడుపేట లోగల కమ్యూనిటీ సిస్టర్లు సంఘ పెద్దలు ముత్తమాల. ప్రసాద్ ,సాల్మన్ జయరాజు, పిల్లి .ప్రసాద్. జయరాజు , మాటపోతుల బాబురావు, రాజు ,విజయ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించినారు. కృతజ్ఞతగా విద్యార్థిని విద్యార్థు లు బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ గారిని సన్మానము చేసినారు.

# స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ విప్‌గా సొదరపల్లి సంపత్ రాజ్ నియామకం



తెలుగు గళం న్యూస్ స్టేషన్ ఘనపూర్, ఫిబ్రవరి 15: స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ విప్‌గా 9వ వార్డు కౌన్సిలర్ సొదరపల్లి సంపత్ రాజ్‌ను ప్రకటించారు. ఈ మేరకు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అధికారికంగా నియామకాన్ని ప్రకటించారు.హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో జరిగిన కార్యక్రమంలో సంపత్ రాజ్‌కు విప్ నియామక పత్రాన్ని అందజేశారు.మున్సిపాలిటీలో పార్టీ బలోపేతానికి కట్టుబడి పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.స్టేషన్ ఘనపూర్ మండల పార్టీ అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి తదితరులు హాజరై సంపత్ రాజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి



తెలుగు గళం న్యూస్, గార్ల/ ఫిబ్రవరి 12, మహబూబాబాద్ జిల్లా: తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు మహబూబాబాద్ పట్టణంలోని బాబు నాయక్ తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భూక్య హరి నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు. అలాగే గిరిజనుల సంక్షేమం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బానోత్ వెంకన్న నాయక్, పాటు సంఘం నాయకులు భూక్య కళ్యాణ్ నాయక్, బానోత్ బుజ్జి, రవి నాయక్, పార్వతి పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు



ఖమ్మం,ఫిబ్రవరి15(తెలుగు గళం) న్యూస్: కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థులుగా విజయం సాధించిన ఐదుగురు కార్పొరేటర్లు ఆదివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఖమ్మంలోని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. మంత్రి పొంగులేటి సమక్షంలో వీరంతా కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో 1వ డివిజన్ కార్పొరేటర్ సీరపు సుగుణ, 13వ డివిజన్ కార్పొరేటర్ తలుగు శాంతా, 34వ డివిజన్ కార్పొరేటర్ బట్టు విజయలక్ష్మి, 42వ డివిజన్ కార్పొరేటర్ దున్నపోతుల మణి, 48వ డివిజన్ కార్పొరేటర్ ధర్మసోత్ నరేష్ ఉన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు, ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గట్టు మల్లికార్జున స్వామినీ దర్శించుకున్న

### మల్లికుదుర్ల గ్రామ సర్పంచ్ -జక్కుల మౌనిక సంపత్



వేలేరు (తెలుగు గళం) ఫిబ్రవరి 15: వేలేరు మండలం మల్లికుదుర్ల గ్రామంలోని గట్టు మల్లికార్జున స్వామి వారిని మహాశివరాత్రి సందర్భంగా దర్శించుకోవడానికి సుదీర్ఘ ప్రాంతాల నుండి వస్తున్న భక్తులందరికి జక్కుల.మౌనిక సంపత్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు.సర్పంచ్ మౌనిక.సంపత్ మాట్లాడుతూ..భక్తులు సుఖశాంతులతో సుభిక్షంగా జీవించేలా పరమశివునీ కరుణాకటాక్షం కలిగి ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని పూజా కార్యక్రమంలో ఆ మహాదేవున్ని వేడుకున్నారు. సహనానికి,త్యాగానికి ప్రతీకగా,సృష్టి లయకారుడైన "ఉమామహేశ్వరుడు' భక్తులచేత అనునిత్యం గట్టు మల్లికార్జున స్వామి దేవస్థానంలో పూజలందుకుంటారని తెలిపారు.భక్తిశ్రద్ధలతో కొలిస్తే చాలు సామాన్య భక్తుల కోరికలూ తీర్చే భోళాశంకరునిగా భారతీయ ఆధ్యాత్మిక సామాజికజీవనంలో పరమశివునిది ప్రత్యేక స్థానం అన్నారు.ప్రాణికోటినిరక్షిస్తూ,సృష్టి మనుగడకోసం గరళాన్ని మింగిన మహా త్యాగి,ఆదియోగి, గరళకంఠుడు,పరమేశ్వరుడు అని కొనియాడారు.భక్తులకు సుఖశాంతులు ప్రసాదించాలని మరింత అభివృద్ధి చెందేలా దీవెనలు అందించాలని, మహాదేవుని వేడుకున్నారు."కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమైన దేవుడా..! "ఓట్టు మల్లన్నా' మల్లోస్తా గట్టు మల్లన్నా"అనేది ఇక్కడి భక్తుల నినాదమని ఈసందర్భంగా గుర్తు చేశారు.

## నారాయణగిరి బస్టాండ్ లో హైమాస్ట్ లైట్స్ ను ప్రారంభించిన సర్పంచ్ పుట్ట రేణుక

### గాంధీనగర్ సెంటర్ లో కాంతులు విరజిమ్ముతున్న హైమాస్ట్ విద్యుత్ లైట్లు

### హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు



ధర్మసాగర్ (తెలుగు గళం)ఫిబ్రవరి 15: హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామ బస్టాండ్ వద్ద హైమాస్ట్ లైట్లను స్థానిక సర్పంచ్ పుట్ట.రేణుక కుమారస్వామి ప్రారంభించారు.సుమారు ఐదు సంవత్సరాలుగా బస్టాండ్ ఆవరణలో హైమాస్ట్ లైట్లులేక గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు.ఇటీవల నూతన సర్పంచ్ గా భాద్యతలుచేపట్టిన పుట్ట. రేణుక సమస్యను గుర్తించి గ్రామపంచాయతీ నిధులతో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు.ఈసందర్భంగా బస్టాండ్ లో అలుముకున్న చీకట్లను తొలగించారు.దీనితో బస్టాండ్ పరిసర ప్రాంతం చుట్టూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్ పుట్ట రేణుక కుమారస్వామికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు గంటే కృష్ణ,పోలేపల్లి.రాజ్ కుమార్,అమరగొండ ఒగ్గు సాంబరాజు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పింగిలి బాపిరెడ్డి,బాషబోయిన రాజు,గ్రామశాఖ అధ్యక్షుడు దుస్స రాజయ్య,నాయకులు రవీందర్ రెడ్డి,బుద్దె రమేష్,ఖాసీం,గద్దె రాజయ్య,వక్కల.కరుణాకర్, వెంకటనారాయన, ముంజ వెంకటేష్, సుధాకర్,యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మర్యాల చంద్రమౌళి గుప్తాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం




తెలుగు గళం న్యూస్ డెస్క్: ఐఈసి 2026 వైస్ ప్రెసిడెంట్గా, అలాగే 2022 మల్టిపుల్ గవర్నర్గా సేవలందించిన మర్యాల చంద్రమౌళి గుప్తాకు అంతర్జాతీయ స్థాయి గౌరవం దక్కింది.గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ తరఫున జ్యోతిష్య శాస్త్రంలో గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు.విద్య, ఆధ్యాత్మికత, సామాజిక సేవ మరియు ప్రజలతో సాన్నిహిత్యంతో కొనసాగిస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందజేసినట్లు యూనివర్సిటీ ప్రతినిధులు వెల్లడించారు. వివిధ రంగాలలో సమాజానికి అందించిన సేవలు, నాయకత్వ లక్షణాలు మరియు ప్రజా సేవ పట్ల ఉన్న నిబద్ధతను ప్రశంసిస్తూ ఈ గౌరవ డాక్టరేట్ను ప్రదానం చేయడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా యూనివర్సిటీ అధికారులు ఇకముందు ఆయనను అధికారికంగా "డాక్టర్ మార్యాల చంద్రమౌళి గుప్తా"గా పరిగణిస్తామని ప్రకటించారు. ఈ గౌరవం ఆయన దీర్ఘకాలిక సేవలకు దక్కిన ప్రత్యేక గుర్తింపుగా భావిస్తున్నారు.డాక్టర్ మార్యాల చంద్రమౌళి గుప్తాకు గౌరవ డాక్టరేట్ లభించిన సందర్భంగా అనేక మంది ప్రముఖులు, మిత్రులు, శుభాకాంక్షకులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా సమాజ సేవ, శాంతి స్థాపన, సాంస్కృతిక మరియు మానవ విలువల పరిరక్షణలో మరింత సేవలు అందించాలని ఆకాంక్షించారు.

# గడిపల్లి శివాలయంలో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

## గడిపల్లి శివాలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు







తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రేగొండ మండలం గడిపల్లి గ్రామంలోని ప్రాచీన గడిపల్లి శివాలయంలో మహోత్సవాలు భక్తి ఉత్సాహాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి.ఈ పవిత్ర సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉదయం వేళల నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య రుద్రాభిషేకం, లింగార్చన, బిల్వార్చన, మహామంగళహారతి వంటి శైవ ఆరాధన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే స్వామివారికి పాలు, పన్నీరు, తేనె, గంగాజలం వంటి పవిత్ర ద్రవ్యాలతో అభిషేకం చేయించి, ఆలయ అర్చకుల నుంచి తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం భక్తి, నియమ నిష్ఠ, ఆధ్యాత్మిక చచేతన్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. శివుని ఆరాధన ద్వారా మనసుకు శాంతి, కుటుంబాలకు సౌఖ్యం, సమాజానికి ఐక్యత కలుగుతాయని ఆయన అన్నారు.ప్రజలందరూ శివుని కృపాకటాక్షాలతో సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధి, సౌకర్యాల విస్తరణకు తాను ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా,శివనామసంకీర్తనలతో పరిసరాలు మార్మోగాయి.గ్రామస్తులు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో శివారాధన చేశారు.కార్యక్రమం ముగింపులో ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు,భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు.మహా శివరాత్రి వేడుకలు ప్రశాంతంగా,విజయవంతంగా జరిగేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# కొడవటంచలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి పునఃప్రతిష్ఠ-బ్రహ్మోత్సవాలకు శ్రీకారం

## వాల్ పోస్టర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి రేగొండ: భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం కొడవటంచ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పునఃప్రతిష్ఠ మహోత్సవం మరియు బ్రహ్మోత్సవాల (జాతర) నిర్వహణకు సంబంధించి గోడ పత్రిక (వాల్ పోస్టర్)ను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు.కార్యక్రమం భక్తి ఉత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొడవటంచ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువుగా నిలిచిందని తెలిపారు.పునఃప్రతిష్ఠ మహోత్సవం ద్వారా ఆలయ వైభవం మరింత వెలుగొందుతుందని,బ్రహ్మోత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పడమే కాకుండా సామాజిక ఐక్యతను బలపరుస్తాయని అన్నారు.పునఃప్రతిష్ఠ కార్యక్రమాల భాగంగా వేద పండితుల ఆధ్వర్యంలో యాగశాల పూజలు, హోమాలు, కలశస్థాపన,మహామంగళహారతి వంటి పూజా విధానాలు నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ఉత్సవమూర్తుల ప్రత్యేక అలంకరణ, ఊరేగింపులు, హరినామసంకీర్తనలు,అన్నదాన కార్యక్రమాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు.జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ తరఫున అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించేందుకు ఆలయ కమిటీ, గ్రామస్తులు, దాతలు కలిసికట్టుగా చేస్తున్న కృషి ప్రశంసనీయమని చెప్పారు.ఉత్సవాల విజయవంతానికి ప్రభుత్వ తరఫున




అవసరమైన సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.గ్రామంలో విద్యుత్ దీపాల అలంకరణ, శుభ్రత,త్రాగునీరు, రద్దీ నియంత్రణ వంటి అంశాలపై ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు,యువకులు, భక్తులు విస్తృతంగా పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# మహాశివరాత్రి సందర్భంగా కాళేశ్వరంలో వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి మహదేవ్పూర్: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మహదేవ్పూర్ మండలం కాళేశ్వరంలోని ప్రసిద్ధ శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దంపతులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఉదయం వేళల నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య అర్చకులు సంప్రదాయ శైవ ఆగమ విధానాల ప్రకారం కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు.శివపార్వతుల కళ్యాణాన్ని సూచించే పూజా క్రమంలో కలశస్థాపన,మంగళవాద్యాలు,మంగళహారతి వంటి కార్యక్రమాలు నిర్వహించగా, కలెక్టర్ దంపతులు, వారి తల్లిదండ్రులు, భక్తులు భక్తి భావంతో తిలకించారు.అనంతరం ఆలయ అర్చకులు, వేద పండితులు కలెక్టర్ దంపతులను ఆశీర్వదించి శాలువాతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మహా శివరాత్రి పర్వదినం ప్రజల జీవితాల్లో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్ర సందర్భమని తెలిపారు.శివపార్వతుల దివ్య ఆశీస్సులతో జిల్లా ప్రజలందరికీ శాంతి, సంతోషం,ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు.జాతరకు విచ్చేసే భక్తుల సౌకర్యార్థం పారిశుద్ధ్య నిర్వహణను నిరంతరం కొనసాగించాలని, అధిక రద్దీని దృష్టిలో ఉంచుకుని సురక్షిత త్రాగునీటి సౌకర్యాన్ని సమృద్ధిగా కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు అవసరమైన సదుపాయాలు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అందించాలని స్పష్టంగా సూచించారు.మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా,శివనామసంకీర్తనలు, భక్తి గీతాలతో పరిసరాలు మార్మోగాయి.జాతరకు విచ్చేసిన భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు,క్యూలైన్ నిర్వహణ,భద్రతా ఏర్పాట్లు,వైద్య సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి దర్శనం చేసుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేశారు.మహా శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

# మహాశివరాత్రి సందర్భంగా బుద్దారంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు





తెలుగు గళం న్యూస్ భూపాలపల్లి గణపురం: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం బుద్దారం గ్రామంలోని శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో శివపార్వతుల దివ్య కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడింది.ఈ పవిత్ర సందర్భంగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దంపతులు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య సంప్రదాయ శైవ ఆగమ విధానాల ప్రకారం కళ్యాణోత్సవాన్ని అర్చకులు నిర్వహించారు.ఎమ్మెల్యే దంపతులు స్వామివారిని భక్తి శ్రద్ధలతో దర్శించుకుని ప్రత్యేక అర్చనలు,అభిషేకాలు చేయించి రాష్ట్ర ప్రజల సుఖశాంతులు,నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి,సర్వాంగ సౌభాగ్యాల కోసం ప్రార్థనలు చేశారు.అనంతరం ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించగా,గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఎమ్మెల్యే దంపతులకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలుగా నిలిచి సమాజంలో సత్సంస్కారాలను పెంపొందిస్తాయని తెలిపారు.మహా శివరాత్రి పర్వదినం భక్తి, నియమ నిష్ఠ, ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ ప్రజలందరూ శివపార్వతుల దివ్య ఆశీస్సులతో ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.మహోత్సవాల సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించగా,శివనామసంకీర్తనలు, భక్తి గీతాలతో పరిసరాలు మార్మోగాయి.భక్తుల కోసం అన్నదాన



కార్యక్రమాలు,త్రాగునీటి సదుపాయాలు,క్యూలైన్ నిర్వహణ వంటి ఏర్పాట్లు చేయబడినట్టు నిర్వాహకులు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,ప్రజాప్రతినిధులు,యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్తులు సమిష్టిగా కృషి చేశారు.మహా శివరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా,ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

# పేదరికం, సంప్రదాయాలతో పోరాడండి బాల్య వివాహాలకు ముగింపు పలకండి

## లాఅండ్ఆర్డర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ప్రసాదరావు



తెలుగు గళం న్యూస్, ఖమ్మం పట్టణం / ఫిబ్రవరి15, ఖమ్మం జిల్లా : జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకోవాలని అందుకు చదువు ఒక్కటే ఏకైక మార్గమని డిప్యూటీ కమిషనర్ (లా అండ్ ఆర్డర్) శ్రీ ప్రసాదరావు పేర్కొన్నారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఎయిడ్) సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటినరీ కాలేజ్ ఆఫ్ ఎక్సెన్స్ ఎన్ఎస్పి క్యాంపు నందు బాల్ వివాహ ముక్త్ భారత్ రథయాత్ర ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాలను నిరోధించడానికి బాల్య వివాహ నిరోధక చట్టం 2006ను పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు అనాదిగా వస్తున్న ఈ సాంఘిక దురాచారాన్ని ఇకపై సహించవద్దు అని దీనికి ముగింపు పలకాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. పిల్లలు తల్లిదండ్రులతో నిరంతరం మాట్లాడాలని తమ కళాశాలలో పాఠశాలలో జరిగే అన్ని విషయాల పట్ల తల్లిదండ్రులతోటి చర్చించాలని తెలిపారు తద్వారా తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తు గురించి ఆలోచిస్తారని చదువుకుని స్థిరపడే వరకు వివాహ ఆలోచన రాకుండా ఉండే అవకాశం ఉందని అన్నారు. బాల్య వివాహం చేయడం వలన విద్యకు అంతరయం కలగడం తోపాటు ఆరోగ్య సమస్యలు వస్తాయని శారీరకంగా మానసికంగా సిద్ధంగా లేని వయసులో గర్భధారణ వల్ల ప్రమాదాలు ఎక్కువ అవుతాయని తెలిపారు విద్య లేకపోవడం వల్ల మంచి ఉద్యోగ అవకాశాలు తగ్గిపోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, అలాగే మహిళా సాధికారతకు వారి స్వప్నాలు ఆశయాలకు అడ్డంకిగా నిలిచి జీవితాన్ని మధ్యలోనే ముగింపు పలుకుతున్న సందర్భాలను గుర్తు చేశారు పేదరికం అజ్ఞానం సామాజిక వత్తుడి సాంప్రదాయాలు బాల్యవివాహాలకు కారణాలు అవుతున్నాయని ఆడపిల్లలు భారం కాదని హితవు పలికారు అందువలన పేదరికం సాంప్రదాయాలతో పోరాడి బాల్యవివాహాలను నిరోధించాలంటే చదువు ఒక్కటే ఏకైక మార్గమని ఆయన నొక్కి వక్కాణించారు. గత రెండేళ్లుగా ఎయిడ్ సేవా సంస్థ ద్వారా చేస్తున్న వివిధ కార్యక్రమాలు ను ఆయన ప్రశంసించారు ఈ రథయాత్ర ద్వారా ఖమ్మం జిల్లాలోని ప్రతి ఒక్కరికి బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించి 2030 లోపే ఖమ్మం జిల్లాలో బాల్యవివాహ రహిత జిల్లాగా మార్చడానికి పోలీసు శాఖ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. మరో అతిథి బాలల సంక్షేమ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి భారతరాణి మాట్లాడుతూ జిల్లాలో బాల్యవివాహాలను నిర్మూలించడానికి స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల పరిరక్షణ విభాగం బాలల సంక్షేమ కమిటీ పోలీసు శాఖ మరియు స్వచ్ఛంద సంస్థల వారి సహాయ సహకారాలతో నిరంతరం అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలన బాల కార్మిక వ్యవస్థ బాలలపై లైంగిక దాడులు బాలల అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పిస్తూ విద్యను ప్రోత్సహించడం ద్వారా బాలల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. బాలికలు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులకు చదువుకున్న కళాశాలకు పేరు తీసుకువచ్చి దేశాభివృద్ధికి పాటుపడాలని కోరారు బాలల సమస్యలను చైల్డ్ లైన్టర్ అయినట్టుగా ఫోన్ చేసి తెలపాలని అన్నారు యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు మాట్లాడుతూ గత రెండున్నర సంవత్సరాలుగా ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం మరియు సూర్యపేట జిల్లాలలో తమ సంస్థ ద్వారా బాల్యవివాహాల నిర్మూలనకు నిరంతరం వివిధ శాఖల సహాయ సహకారాలతో అవగాహన కార్యక్రమాలు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ ఆపరేషన్ స్మైల్ ముస్కాన్ నందు కీలక పాత్ర పోషిస్తున్నామని బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. జాతీయ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి 50 మంది ఆడపిల్లలు ఒకరికి బాల్య వివాహం జరుగుతుందని 2030 లోపు బాల్యవివాహాలను 10 శాతం లోపు తగ్గించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ రథయాత్ర ఈరోజు నుంచి జిల్లాలో ఉన్న 21 మండలాలలో ప్రచారం చేస్తుందని అవగాహన ద్వారానే బాల్యవివాహాలను నిర్మూలించవచ్చని తల్లిదండ్రులు ప్రజలు అధికారులు సహకరిస్తే త్వరలోనే మనం బాల్య వివాహరహిత ఖమ్మం జిల్లాను చూడొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం ముఖ్య అతిథి శ్రీ ప్రసాదరావు డిప్యూటీ కమిషనర్ లా అండ్ ఆర్డర్ వారి చేతులమీదుగా రథయాత్రను ప్రారంభించడం జరిగింది. అలాగే బాల్య వివాహాల నిర్మూలన కొరకై ప్రచారానికి కరపత్రాలను కూడా విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమం నందు ఎయిడ్ సంస్థ డైరెక్టర్ పి ఎస్ ఎస్ హరి ప్రసాదరావు , శ్రీమతి వాణి, కోఆర్డినేటర్లు కే శ్రీనివాస్ వి రాజేష్ కళాశాల ప్రిన్సిపల్ రాజ్యలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ సత్య స్వరూపిణి,టీం సభ్యులు రాందాస్ రవిచంద్ర రవీంద్ర భాస్కర్ , కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు






# మేడారం కోవా బన్ వివాదం.. వలీకి అండగా నిలిచిన నారా లోకేష్.. త్వరలోనే కలుస్తానని హామీ





ఏపీ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మేడారం జాతరలో చోటుచేసుకున్న కోవా బన్ వివాదంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేష్ స్పందించాడు. కర్నూలుకు చెందిన చిరువ్యాపారి వలీకి అండగా నిలుస్తూ ఆయన సోషల్ మీడియా వేదికగా ఎమోషనల్ నోట్ పెట్టాడు.

అసలేం జరిగిందంటే?

మేడారం జాతరలో కర్నూలు జిల్లా వెలుగుగోడు గ్రామానికి చెందిన షేక్ షావలీ అనే వ్యక్తి తన సోదరుడితో కలిసి కేవలం 10 రూపాయలకే కోవా బన్ విక్రయిస్తున్నారు. అయితే, వ్యూస్ మరియు లైక్స్ కోసం కొంతమంది యూట్యూబర్లు (తేజస్వి న్యూస్ ఛానల్) అతనిని చుట్టుముట్టి. ఆ ఆహారంలో ఏదో కలిపారంటూ, అది 'ఫుడ్ జిహాద్' అంటూ తీవ్ర ఆరోపణలు చేశారు. అంతేకాకుండా.. ఆ ఆహారం సురక్షితమేనని నిరూపించడానికి వలీని అందరి ముందే దానిని తినాలని బలవంతం చేసి వేధించారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, సామాన్యుల నుంచి రాజకీయ నాయకుల వరకు అందరూ యూట్యూబర్ల తీరును తప్పుబట్టారు. తాజాగా ఇదే ఘటనపై నారా లోకేష్ సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ వలీకి అండగా నిలిచాడు.


"డియర్ బ్రదర్ వలీ, నీవు ఎదుర్కొన్న ఈ పరిస్థితికి నేను చాలా బాధపడుతున్నాను. ఇలాంటి విభజన రాజకీయాలకు, మతపరమైన వేధింపులకు మన తెలుగు సమాజంలో చోటు లేదు. మనది ఎప్పుడూ సామరస్యం, పరస్పర గౌరవం మరియు సోదరభావంతో విరాజిల్లే సమాజం. త్వరలోనే నేను నిన్ను కలుస్తాను. నీ ఫేమస్ కోవా బన్ రుచి చూడాలని ఎదురుచూస్తున్నాను. మనం అందరం కలిసి నిలబడదాం అంటూ నారా లోకేష్ రాసుకోచ్చాడు. కేవలం లోకేష్ మాత్రమే కాకుండా టీడీపీ నేతలు పరిటాల శ్రీరామ్, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి, తదితరులు ఈ ఘటనపై స్పందించడమే కాకుండా వలీకి అండగా నిలిచారు.

# మ్యాట్ల మాటున గంజాయి.. విశాఖ రైల్వే స్టేషన్లో గుట్టు రట్టు



ఏపీ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): గంజాయి పై ప్రభుత్వాలు ఎంత ఉక్కుపాదం మోపినా దుండగులు వివిధ రూపాల్లో యదేచ్ఛగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. పోలీసుల తనిఖీలతో కార్లు, బస్సులను వదిలేసి ఇప్పుడు రైళ్లలో గంజాయి తరలిస్తున్నారు. అయిన సరే రైల్వే పోలీసులు సహకారంతో నిందితులను గుర్తించి కేజీల కొద్ది సరుకునే స్వాధీనం చేసుకుంటున్నారు. తాజాగా విశాఖ రైల్వే స్టేషన్లో రైలు ద్వారా గంజాయి తరలించేందుకు దుండగులు ప్రయత్నం చేశారు. మ్యాట్ల మాటున గంజాయి అక్రమ రవాణా చేస్తేందుకు యత్నించారు. రైల్వే స్టేషన్ లో లగేజ్ స్కాన్ చేస్తున్న సమయంలో గంజాయి తరలింపు గుట్టు రట్టు అయింది. దీంతో దుండగులను అదుపులోకి తీసుకున్నారు. 60 కేజీల గంజాయిని రైల్వే పోలీసులు సీజ్ చేశారు.

# శివరాత్రి వేడుకల్లో రికార్డింగ్ డ్యాన్సులు.. గాంధీజీ ముఖానికి ముసుగేసి మరీ



ఏపీ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఏపీలో మరోసారి రికార్డింగ్ డ్యాన్సుల కలకలం రేగింది. ఇటీవల సంక్రాంతి ఉత్సవాల సందర్భంగా చాలా చోట్ల రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించారు. గ్రామాలు పట్టణాల్లో రాజకీయనాయకుల అండతో వీటిని నిర్వహించారు. దీనికి సంబంధించిన వీడియోలు సైతం నెట్టింట వైరల్ అయ్యాయి. ఈ క్రమంలో తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇక ఇటీవల ఓ స్కూల్ లోనూ విద్యార్థుల ముందే హాస్టల్ వార్డెన్ రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేశాడు. ఫేరవెల్ డే సందర్భంగా రికార్డింగ్ డ్యాన్సులు నిర్వహించడం పెద్ద ఎత్తున దుమారం రేపింది.


దీనికి సంబంధించిన వీడియో వైరల్ అవ్వడంతో మంత్రి నారాలోకేష్ సైతం సీరియస్ అయ్యారు. ఆ వార్డెన్ ను సస్పెండ్ చేశాడు. ఇక ఇప్పుడు తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేశారు. కాకినాడ జిల్లా సామర్లకోటలో ఈ శివరాత్రి వేడుకలు నిర్వహించగా రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేశారు. అయితే అక్కడ జాతిపిత గాంధీజీ విగ్రహం ఉండగా ఆయన విగ్రహానికి ముసుగు వేసి మరీ నిర్వహించడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది. దీనిపై భక్తులు మండిపడుతుండగా వీడియోలు వైరల్ అవ్వడంతో నిర్వహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు.

# మైనర్ బాలికలు అదృశ్యం




చైతన్యపురి, తెలుగు గళం న్యూస్: మైనర్ బాలికలు అదృశ్యమైన సంఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ కె. వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. బైరామల్గూడ అల్తాఫ్నగర్కు చెందిన మంగళపల్లి శివాని (15) ఎల్బీనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతుంది. తన కాలనీలో నివాసముండే తన స్నేహితురాలు వల్లెపు రవణమ్మ (16) ఇంటికి వెళ్లి వస్తానని ఈ నెల 13 న ఉదయం ఇంట్లో నుండి వెళ్ళింది. అనంతరం ఇద్దరు బాలికలు అదృశ్యమయ్యారు. ఇరువురు తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికినా ఆచూకీ లభ్యం కాలేదు. ఈ మేరకు శివాని తల్లి మంగళపల్లి జ్యోతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# బైక్ పై వస్తూ కుక్కను తప్పించబోయి సాఫ్ట్వేర్ ఇంజనీర్ మృతి



ఘట్కేసర్, తెలుగు గళం న్యూస్: బైక్ పై వెళుతూ కుక్కను తప్పించబోయి గుంతలో పడి సాఫ్ట్వేర్ ఇంజనీర్ మృతి చెందిన ఘటన ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాల్లోకి వెళ్తే... నిజామాబాద్ జిల్లాకు చెందిన విశ్వతేజ(27) గచ్చిబౌలోని ఓ సాఫ్ట్వేర్ కంపెనీలో పనిచేస్తున్నాడు. శివరాత్రి సందర్భంగా ఆదివారం విశ్వతేజ బైక్పై యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం వెళ్లి సాయంత్రం తిరిగి గచ్చిబౌలి వెళ్తుండగా ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మైసమ్మ గుట్ట వద్దకు రాగానే కుక్కను తప్పించబోయి బైక్ తో పాటు బైపాస్ రోడ్డు పక్కన గుంతలో పడటంతో అతని తలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. క్షతగాత్రుడిని మేడిపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అప్పటికే విశ్వతేజ మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# గుమ్మడి గింజలను రోజూ తింటే అసలు ఎలాంటి లాభాలు కలుగుతాయి.. కచ్చితంగా తెలుసుకోవాల్సిన విషయాలు



హెల్త్ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మన ఆరోగ్యానికి మేలు చేసే శక్తివంతమైన గింజల్లో గుమ్మడి గింజలు కూడా ఒకటి. ఇవి చిన్నగా ఉన్నప్పటికీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పవచ్చు. వీటితో మొక్కల ఆధారిత ప్రోటీన్ తో పాటు ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, మెగ్నీషియం, జింక్, ఫాస్పరస్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. వీటిని పచ్చిగా, కాల్చుకుని లేదా స్మూతీ, సలాడ్ వంటి వాటితో కలిపి తీసుకోవచ్చు. గుమ్మడి గింజలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇవి అనేక శారీరక విధుల్లో కీలక పాత్ర పోషిస్తాయి. అసలు ఈ గుమ్మడి గింజలను రోజు వారీ ఆహారంలో భాగంగా ఎందుకు తీసుకోవాలో.. ఇప్పుడు తెలుసుకుందాం.

గుండె ఆరోగ్యానికి..

గుమ్మడి గింజల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. వీటిలో మంచి కొలెస్ట్రాల్ ను, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఇతర పోషకాలు కూడా ఉంటాయి. ఈ గింజలను ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల లిపిడ్ ప్రొఫైల్స్ పై సానుకూల ప్రభావాలను చూపిస్తున్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అలాగే గుమ్మడి గింజలను భోజనంలో తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ తో బాధపడే వారిలో గ్లైసెమిక్ నియంత్రణ మెరుగుపడుతుందని అధ్యయనాల ద్వారా నిరూపించారు. వీటిలో ఉండే ఫైబర్, ప్రోటీన్ జీర్ణక్రియను నెమ్మదింపజేయడంతో పాటు గ్లూకోజ్ శోషణను నెమ్మదిస్తుంది. భోజనం తరువాత రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా ఉంటాయి. అంతేకాకుండా గుమ్మడి గింజల్లో ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంతో పాటు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడతాయని వైద్యులు చెబుతున్నారు.

నిద్రలేమికి..

ఇక గుమ్మడి గింజల్లో మెగ్నీషియం, ట్రిప్టోఫాన్ ఉంటాయి. ఇవి రెండూ కూడా ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తాయి. గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల నిద్ర నాణ్యత, వ్యవధి కూడా పెరుగుతుంది. నిద్రలేమి సమస్యతో బాధపడే వారు రోజూ గుప్పెడు గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల నిద్రలేమి సమస్యలు తగ్గి మంచి నిద్రను సొంతం చేసుకోవచ్చు. అదే విధంగా గుమ్మడి గింజల్లో జింక్ సమృద్ధిగా ఉంటుంది. శరీరంలో హార్మోన్ల ఉత్పత్తికి, నియంత్రణలకు జింక్ చాలా అవసరం. పురుషుల్లో టెస్టోస్టిరాన్ సంశ్లేషణ, మహిళల్లో మొత్తం హార్మోన్ల సమతుల్యతలో, పునురుత్పత్తి ఆరోగ్యంలో జింక్ కీలక పాత్ర పోషిస్తుంది.

పురుషుల ఆరోగ్యానికి..

గుమ్మడి గింజలను తీసుకోవడం వల్ల సంతానోత్పత్తికి మద్దతు లభిస్తుంది. శరీర జీవక్రియతో పాటు శరీర రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుంది. గుమ్మడి గింజల్లో మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో ముఖ్యమైన పోషకాలు ఉంటాయి. కనుక వీటిని తీసుకోవడం వల్ల శరీరానికి తగినంత శక్తి లభిస్తుంది. ఎముకల ఆరోగ్యం మెరుగుపడుతుంది. జీర్ణక్రియ, హృదయ ఆరోగ్యంతో పాటు వివిధ శారీరక విధులు మెరుగుపడతాయి. వీటిని తీసుకోవడం వల్ల పోషకాహార లోపాల నుండి బయటపడవచ్చు. ముఖ్యంగా మొక్క ఆధారిత ప్రోటీన్ తీసుకోవాలనుకునే వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పవచ్చు. ఇలా అనేక రకాలుగా మన మొత్తం శరీర ఆరోగ్యానికి ఇవి మేలు చేస్తాయి కనుక వీటిని తప్పకుండా ఆహారంలో భాగంగా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# నారింజ పండ్లను నిల్వ చేస్తున్నారా..? పాడవకుండా ఉండాలంటే ఇలా చేయండి..!



హెల్త్ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పండ్లల్లో నారింజ పండు ఒకటి. వీటిలో విటమిన్ సితో పాటు మన శరీరానికి అవసరమయ్యే ఎన్నో పోషకాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మన ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుంది. పిల్లలు కూడా వీటిని ఇష్టంగా తింటారని చెప్పవచ్చు. అలాగే ఇవి మనకు తక్కువ ధరలోనే లభిస్తూ ఉంటాయి. కనుక వీటిని ఎక్కువ మొత్తంలో వారానికి సరిపడా కొనుగోలు చేసి నిల్వ చేస్తూ ఉంటారు. అయితే నారింజ పండ్లను నిల్వ చేయడం చాలా సులభం అనుకుంటూ ఉంటారు. చాలా మంది వీటిని బయటే ఉంచి నిల్వ చేస్తూ ఉంటారు. కానీ అవి కొన్నిసార్లు మనం తినకముందే చెడిపోతూ ఉంటాయి. వీటిలో నీటిశాతం ఎక్కువగా ఉంటుంది కనుక మెత్తగా అవ్వడం, పండ్ల నుండి నీరు కారడం వంటివి జరుగుతూ ఉంటాయి. కొన్ని చిట్కాలను పాటించడం వల్ల నారింజ పండ్లు పాడవకుండా ఎక్కువ కాలం పాటు నిల్వ చేసుకోవచ్చు. నారింజ పండ్లను నిల్వ చేసే కొన్ని చిట్కాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.

నీటితో కడగవద్దు..

నారింజ పండ్లను ఫ్రిజ్ లో ఉంచి నిల్వ చేసుకోవచ్చు. ఫ్రిజ్ లో ఉంచడం వల్ల ఎక్కువ కాలం పాటు నిల్వ ఉంటాయి. ఫ్రిజ్ లో ఉండే తక్కువ ఉష్ణోగ్రతలు నారింజ పండ్లు పాడవ్వడాన్ని నెమ్మదిస్తాయి. ఫ్రిజ్ లో ఉంచడం వల్ల నారింజ పండ్లు పాడవకుండా, తాజాగా, జ్యూసీగా ఉంటాయి. అలాగే వీటిని నిల్వ చేసే ముందు నీటితో కడగకూడదు. నీటితో కడగడం వల్ల వాటిపై ఉండే తేమ కారణంగా బూజు పట్టే అవకాశం ఉంది. కనుక నారింజ పండ్లను తినే ముందే కడుక్కోవడం మంచిది. అలాగే వీటిని ప్లాస్టిక్ సంచుల్లో నిల్వ చేయకూడదు. మెష్, కాటన్ బ్యాగ్ లేదా రంధ్రాలు ఉన్న బ్యాగుల్లో నిల్వ చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల గాలి తగిలి నారింజలు పాడవకుండా ఉంటాయి.

ఎండ, వేడి తగలవద్దు..

అదే విధంగా వీటిని ఘాటైన వాసనలు వచ్చే ఆహార పదార్థాల నుండి దూరంగా ఉంచాలి. వీటిని ఫ్రిజ్ లో ప్రత్యేక కంటైనర్ లో ఉంచి నిల్వ చేయాలి. వీటిని ఫ్రిజ్ లో నిల్వ చేసినప్పటికీ అప్పుడప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలి. మెత్తగా, బూజు పట్టినట్టు కనిపించిన పండ్లను వేరు చేయాలి. పాడైన పండ్ల వల్ల ఇతర పండ్లు పాడయ్యే అవకాశం ఉంది. అలాగే నారింజ పండ్లను నిల్వ చేసే ముందు కంటైనర్ లో అడుగున కాగితపు టవల్ ను వేయాలి. ఇలా చేయడం వల్ల అదనంగా ఉండే తేమ గ్రహించబడుతుంది. ఒకవేళ వీటిని ఫ్రిజ్ లో ఉంచకపోతే గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. ఇలా నిల్వ చేయడం వల్ల ఒక వారంపాటు పాడవకుండా ఉంటాయి. వేడి, ఎండ తగలకుండా నిల్వ చేసుకోవాలి.

ఈ పండ్లతో కలపకూడదు..

అలాగే వీటిని ఎత్తుగా పేర్చి నిల్వ చేయకూడదు. ఒకేపొర వచ్చేటట్టు నిల్వ చేసుకోవాలి లేదా గాలి తగిలేలా చిన్న కుప్పలాగా నిల్వ చేసుకోవాలి. ఇక వీటిని అరటి పండ్లు, ఆపిల్స్ తో కలిపి నిల్వ చేసుకోకూడదు. ఇవి ఇథనాల్ ను విడుదల చేస్తాయి. దీంతో నారింజ పండ్లు త్వరగా పాడైపోయే అవకాశం ఉంది. కనుక వీటిని వేరుగా నిల్వ చేయడం మంచిది. ఇక ఎక్కువ మొత్తంలో నారింజ పండ్లు ఉన్నప్పుడు వాటిని తొక్క తీసి గాలి చొరబడని కంటైనర్ లో వేసి ఫ్రిజ్ లో ఉంచి నిల్వ చేసుకుని జ్యూస్, స్మూతీ, డెజర్ట్ వంటి వాటి కోసం ఉపయోగించుకోవాలి. ఇలా చేయడం వల్ల నారింజ పండ్లు పాడవకుండా ఎక్కువ కాలం పాటు నిల్వ చేసుకోవచ్చు.

# వెస్టిండీస్ భారీ విజయం.. టీ20 వరల్డ్ కప్ నుంచి నేపాల్ ఎలిమినేట్




స్పోర్ట్స్ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 వరల్డ్ కప్ 2026 నుంచి మరో జట్టు ఎలిమినేట్ అయింది. వెస్టిండీస్- నేపాల్ జట్ల మధ్య 27వ మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచులో వెస్టిండీస్ జట్టు భారీ విజయం సాధించింది. దీంతో తన ఆధిపత్యాన్ని చాటుతూ సూపర్-8 కు దూసుకెళ్లింది. ముంబైలోని వాంఖేడే స్టేడియం వేదికగా నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో విండీస్ సమిష్టిగా రాణించి 9 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. నేపాల్ బ్యాటర్లలో దీపేంద్ర సింగ్ ఐరీ (58) అర్ధ సెంచరీతో పోరాడగా, సోంపాల్ కామి (26రి) రాణించారు. విండీస్ బౌలర్లలో జాసన్ హోల్డర్ 4 వికెట్లతో నేపాల్ వెన్నులో వణుకు పుట్టించాడు.

అనంతరం 134 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్, కేవలం 15.2 ఓవర్లలోనే ఒక వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. కెప్టెన్ షాయ్ హోప్ (61 నాటౌట్) బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడగా, షిమ్రాన్ హెట్మెయిర్ (46 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్‌తో మ్యాచ్‌ను త్వరగా ముగించారు. బ్రాండన్ కింగ్ (22) శుభారంభం ఇచ్చి పెవిలియన్ చేరినప్పటికీ, హోప్-హెట్మెయిర్ జోడీ మరో వికెట్ పడకుండా విండీస్‌ను విజయతీరాలకు చేర్చింది. ఈ విజయంతో వెస్టిండీస్ గ్రూప్-సి నుండి వరుసగా మూడు విజయాలు నమోదు చేసి.. 6 పాయింట్లతో సూపర్-8 బెర్త్‌ను అధికారికంగా ఖరారు చేసుకున్న మొదటి జట్టుగా నిలిచింది. మరోవైపు, ఈ టోర్నీలో ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ ఓటమి పాలైన నేపాల్, గ్రూప్ దశ నుండే ఇంటిబాట పట్టింది. అద్భుతమైన ఫామ్‌లో ఉన్న విండీస్ జట్టు ఇదే ఊపుతో సూపర్-8లోనూ సత్తా చాటాలని చూస్తోంది.

## భారత్ ఘన విజయం.. చిత్తుగా ఓడిన పాకిస్తాన్




స్పోర్ట్స్ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): ఇండియా క్రికెట్ ఫ్యాన్స్‌ను సంబరాల్లో ముంచెత్తింది భారత మహిళల 'ఏ' జట్టు. మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో పాకిస్తాన్ 'ఏ'పై విజయకేతనం ఎగరవేసింది. బ్యాంకాక్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో భారత్ 8 వికెట్ల తేడాతో పాక్‌ను చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన పాక్ 'ఏ' టీమ్ భారత బౌలర్ల ధాటికి విలవిలలాడిపోయింది. 18.5 ఓవర్లలో 93 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో షవ్వాల్ జుల్ఫికర్ చేసిన 23 పరుగులకే టాప్ స్కోరంటే పాక్ ఏ విధంగా చేతులెత్తేసిందో అర్థం చేసుకోవచ్చు. మరో ఏడుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. భారత బౌలర్లలో సైమా ఠాకూర్, రాధ యాదవ, ప్రేమ రావత్ చెరో 2 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థిని కూల్చేశారు. 94 పరుగుల లక్ష్యాన్ని భారత్ అలవోకగా ఛేదించింది. 10.1 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి విజయతీరాలకు చేరింది. ఓపెనర్ వృంద దినేష్ మెరుపు ఇన్నింగ్స్ ఆడి జట్టుకు భారీ విజయాన్ని కట్టబెట్టింది. ఆమె 29 బంతుల్లో 55 రన్స్ చేసి అజేయంగా నిలిచింది. వృంద 12 ఫోర్లు కొట్టడం విశేషం. తొలి మ్యాచ్‌లో యూఏఈ చితులో ఓడిన భారత్.. పాక్‌పై నెగ్గి సెమీస్ ఆశలు కాపాడుకుంది. ఈ నెల 17న చివరి గ్రూపు మ్యాచ్‌లో నేపాల్‌తో తలపడనుంది. ఈ మ్యాచ్‌లో గెలిస్తే సెమీస్ బెర్త్ దక్కినట్టే.

# భారత్‌ను చూసి అన్ని జట్లు సుస్సు పోసుకుంటున్నాయి.. స్టార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు!






స్పోర్ట్స్ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): భారత జట్టుపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిచెల్ స్టార్క్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ క్రికెట్‌లో టీమిండియా ప్రభావం రోజురోజుకూ పెరుగుతోందన్నారు. ఒకప్పుడు ప్రపంచ క్రికెట్‌పై పూర్తి ఆధిపత్యం చూపింది ఆస్ట్రేలియా టీమ్ అని, అప్పట్లో ప్రత్యర్థి జట్లు ఆసీస్‌ను ఎదుర్కొనేందుకు భయపడేవని గుర్తు చేశాడు. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారాయని, ఇప్పుడు ఆ స్థాయిలో ప్రభావం చూపుతున్న జట్టు భారత్ అని స్టార్క్ పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో భారత్ సాధించిన విజయాలపై స్టార్క్ స్పందించాడు.

టీ20 ప్రపంచకప్ 2026 నేపథ్యంలో మిచెల్ స్టార్క్ మాట్లాడుతూ... 'భారత్ అద్భుతంగా ఆడుతోంది. గతంలో ఆస్ట్రేలియా జట్టును చూసి ప్రత్యర్థులు ఒత్తిడికి లోనయ్యేవారు. కానీ ఇప్పుడు టీమిండియాను చూసి మిగతా టీమ్స్ భయపడుతున్నాయి. ప్రపంచకప్ వంటి మెగా టోర్నీల్లో భారత్‌ను ఎదుర్కోవడం చాలా జట్లకు పెద్ద సవాలుగా మారింది. భారత జట్టు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్ని విభాగాల్లో సమతుల్యతతో ఉంది. అంతేకాదు బెంచ్ స్ట్రెంగ్త్ కూడా ఉండటం వల్లే ఈ స్థాయి ఆధిపత్యం సాధ్యమైంది' అని అభిప్రాయపడ్డాడు.

ప్రస్తుతం భారత జట్టు యువ ఆటగాళ్లతో పాటు సీనియర్లతో బలంగా ఉంది. కీలక మ్యాచ్‌లలో ఒత్తిడిని తట్టుకుని విజయాలు సాధించే సామర్థ్యం పెరగడం కూడా జట్టు విజయ రహస్యమని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా అభిమానుల మద్దతు, బలమైన దేశీయ క్రికెట్ వ్యవస్థ కూడా టీమిండియా ఎదుగుదలకు ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. ఒకప్పుడు ప్రపంచాన్ని భయపెట్టిన ఆస్ట్రేలియా స్థానాన్ని ఇప్పుడు భారత్ ఆక్రమించిందని మిచెల్ స్టార్క్ వ్యాఖ్యలు చేయడం క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. ఇవి భారత జట్టు ప్రస్తుత ఫామ్, స్థిరత్వానికి నిదర్శనంగా భావిస్తున్నారు.

## టీమిండియా శివతాండవం..! అభిమానుల సంబురాలు



స్పోర్ట్స్ న్యూస్, 15 ఫిబ్రవరి (తెలుగుగళం న్యూస్): టీ20 ప్రపంచకప్‌లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌పై భారత్ మరోసారి తన ఆధిపత్యాన్ని చాటుకుంది. కొలంబో వేదికగా జరిగిన ఈ పోరులో టీమ్ ఇండియా 61 పరుగుల భారీ తేడాతో పాకిస్తాన్‌ను చిత్తు చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్, భారత బౌలర్ల ధాటికి విలవిలలాడింది. నిర్ణీత 18 ఓవర్లలోనే 114 పరుగులకు పాక్ ఆలౌటైంది. ఓపెనర్ ఉస్మాన్ ఖాన్ (44) ఒంటరి పోరాటం చేసినప్పటికీ, మిగిలిన బ్యాటర్లు ఎవరూ కనీస పోటీని ఇవ్వలేకపోయారు. షహీన్ అఫ్రిది (23*), షాబాద్ ఖాన్ (14), ఫహీమ్ అష్రఫ్ (10) పరుగులు చేశారు. సాహిబ్జాద ఫర్హాన్ డకౌట్ కాగా.. అయూబ్ (6), సల్మాన్ అఘా (4), బాబర్ అజామ్ (5), మహ్మద్ నవాజ్ (4) స్కోరు చేశారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, వరుణ్ చక్రవర్తి తలో రెండు వికెట్లు తీశారు. కుల్దీప్ యాదవ్, తిలక్ వర్మలకు చెరో వికెట్ దక్కింది.

పాక్‌పై 8-1తో భారత్ ఆధిక్యం: టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేపట్టిన టీమ్ ఇండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. మైదానం నలుమూలలా షాట్లు ఆడుతూ పాక్ బౌలర్లపై ఒత్తిడి పెంచింది. పటిష్టమైన స్కోరును సాధించి పాక్‌పై మానసిక విజయాన్ని ముందే నమోదు చేసింది. ఈ విజయంతో ఐసీసీ టీ20 ప్రపంచకప్ చరిత్రలో పాకిస్తాన్‌పై భారత్ తన రికార్డును మరింత మెరుగుపరుచుకుంది. ఇప్పటివరకు జరిగిన ముఖాముఖి పోటీల్లో భారత్ 8-1తో స్పష్టమైన ఆధిక్యంలో కొనసాగుతోంది

# సినిమా న్యూస్



## చాలా సంతోషంగా ఉంది

### ప్రియాభవానీ శంకర్

మాస్ మహారాజా రవితేజ, క్లాస్ చిత్రాల దర్శకుడు శివ నిర్వాణ కలయికలో రూపొందుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఇరుముడి'. ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు భారీగా ఉన్నాయి. తాజాగా.. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలోని హీరోయిన్ ఎవరనేది రివీల్ చేశారు. ఈ మూవీలో రవితేజ సరసన టాలెంటెడ్ బ్యూటీ ప్రియా భవానీ శంకర్ నటిస్తున్నట్లు ప్రకటిస్తూ.. ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ప్రియా భవానీ శంకర్ 'కావేరి' అనే ఎమోషనల్ పాత్రలో కనిపించబోతోంది. విడుదల చేసిన పోస్టర్ ఎంతో అందంగా, గుండెలకు హత్తుకునేలా ఉంది. ఇందులో రవితేజ తన భార్య కావేరికి ఎంతో ప్రేమగా ముద్దు పెడుతుండగా, ఆ ప్రేమకు మురిసిపోయిన ఆమె కళ్లలో ఆనందబాష్పాలు కనిపిస్తున్నాయి.

**ప్రత్యేకమైన అనుభూతి..**

తన పాత్ర గురించి ప్రియా భవానీ శంకర్ ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ.. "కావేరి ప్రపంచంలోకి అడుగు పెట్టడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఇంతటి నిజాయితీ గల, శక్తివంతమైన కథలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది" అని తన మనసులోని మాటను పంచుకుంది. మాస్ హీరో రవితేజను, ఎమోషన్స్ పండించడంలో దిట్ట అయిన శివ నిర్వాణ ఎలా చూపిస్తారనే కుతూహలం అందరిలోనూ ఉంది. ఇప్పటికే విడుదలైన టైటిల్ లోగోలో ఆధ్యాత్మికతతో పాటు మాస్ టచ్ కూడా ఉండటంతో సినిమాపై భారీ హైప్ క్రియేట్ అయ్యింది. రవితేజ – ప్రియా భవానీ శంకర్ మొదటి సారి జోడీ కడుతుండటంతో వీరి కెమిస్ట్రీ చూసేందుకు సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది. శివ నిర్వాణ మార్కు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ మాస్ ఎంటర్‌టైనర్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. త్వరలోనే థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు టాక్.



## అతను నన్ను దారుణంగా మోసం చేసాడు

### మమతా మోహన్ దాస్

టాలీవుడ్ ప్రేక్షకులకు 'యమదొంగ' సినిమాతో సుపరిచితురాలైన మమతా మోహన్ దాస్.. కేవలం నటిగానే కాకుండా సింగర్‌గా కూడా ఆమె తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే, ఆమె కెరీర్ సక్సెస్‌ఫుల్‌గా సాగింది కానీ.. వ్యక్తిగత జీవితంలో మాత్రం అంతకంటే ఎక్కువ కష్టాలను ఎదుర్కొంది. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడే మమత రెండుసార్లు క్యాన్సర్ బారిన పడింది. 2009లో మొదట క్యాన్సర్ సోకగా, దాన్ని జయించి మళ్ళీ సినిమాల్లోకి వచ్చింది. కానీ 2013లో అది మళ్ళీ తిరగబెట్టింది. ఆ సమయంలోనే ఆమెకు బొల్లి వ్యాధి కూడా సోకింది. ఇన్ని సమస్యలు చుట్టుముట్టినా మమత ఎక్కడా ధైర్యం కోల్పోలేదు. చిరునవ్వుతో ఆ సమస్యలన్నింటినీ ఎదుర్కొని ఇప్పుడు అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది.

**ఆ నిజం తెలిసి నేను షాక్ అయ్యా..**

తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమత.. తన ప్రేమ, పెళ్లి, క్యాన్సర్ పోరాటం గురించి సంచలన విషయాలు బయటపెట్టింది. "నాకు డేటింగ్, లవ్ వంటి విషయాల్లో పెద్దగా అనుభవం లేదు. కానీ క్యాన్సర్ ఉన్నట్లు తెలిసిన తర్వాత, ఒక సాధారణ మహిళలా నా మనసులోని కోరికలను నెరవేర్చుకోవాలని అనుకున్నాను. ఆ సమయంలో మలయాళంలో ఒక ప్రముఖ నటుడు నన్ను డేటింగ్ చేద్దామని అడిగాడు. మా అమ్మ కూడా ఓకే చెప్పింది. కానీ, అతనికి అప్పటికే వేరే అమ్మాయితో నిశ్చితార్థం అయిందనే విషయాన్ని నా దగ్గర దాచిపెట్టి.. నన్ను దారుణంగా మోసం చేశాడు. ఆ నిజం తెలిసి నేను షాక్ అయ్యాను" అంటూ తన చేదు అనుభవాన్ని పంచుకుంది. ఆ తర్వాత మరో వ్యక్తి పరిచయమైనా, అతను ప్రేమ కంటే కెరీర్ ముఖ్యం అని చెప్పడంతో ఆ బంధం కూడా ముగిసిపోయిందని మమత తెలిపింది.

**ఆరు నెలలకే విడాకులు..**

తన వివాహ బంధం గురించి కూడా మమత ఆసక్తికర విషయాలు చెప్పింది. తన చిన్ననాటి స్నేహితుడు ప్రజిత్‌ను అతని సోదరి పెళ్లిలో కలిశానని, ఇద్దరం ఇష్టపడి పెళ్లి చేసుకున్నామని.. కానీ కొద్ది రోజులకే విడిపోయామని పేర్కొంది. 2011లో వీరి వివాహం చాలా నిరాడంబరంగా జరిగింది. కానీ, ఏమైందో ఏమో గానీ.. పెళ్లయిన ఆరు నెలలకే వీరిద్దరూ విడిపోయారు. "ఆ నిర్ణయం తీసుకోవడం నాకు చాలా కష్టమైంది. ఒకవైపు నా అనారోగ్యం, మరోవైపు పెళ్లి పెటాకులు అవ్వడం నన్ను మానసికంగా కుంగదీశాయి" అని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.

## 'జననాయగన్'

### విడుదల కావడం అసాధ్యం




దళపతి విజయ్ తన సినీ కెరీర్‌కు గుడ్ బై చెప్తూ చేస్తున్న చివరి చిత్రం 'జననాయగన్' గురించి ఒక చేదు వార్త బయటకు వచ్చింది. ఈ సినిమా ఏప్రిల్ 30 లోపు విడుదలయ్యే అవకాశం లేదని స్పష్టమవుతోంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా వాయిదా పడటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేస్తోంది. ఈ సినిమా యూనిట్ నుండి ఇంకా అధికారిక ప్రకటన రాకపోయినప్పటికీ, కెనడాలోని ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ యార్క్ సినిమాస్ సోషల్ మీడియా వేదికగా క్లారిటీ ఇచ్చింది. "జననాయగన్ ఏప్రిల్ 30 లోపు విడుదల కావడం అసాధ్యం. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారు రీఫండ్ కోసం థియేటర్లను సంప్రదించవచ్చు" అని వారు పేర్కొన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే.. సమ్మర్ కానుకగా రాబోతున్నట్లు తెలుస్తోంది. అయితే తమిళనాడులో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. విజయ్ తన సొంత పార్టీ తమిళగ వెట్రి కజగం (టీవీకే) ప్రచారంలో బిజీగా ఉండనున్నారు.

రాజకీయ ప్రాధాన్యత ఉన్న సినిమా కావడంతో ఎన్నికలకు ముందే రిలీజ్ చేయాలని భావించినా, సాంకేతిక, న్యాయపరమైన చిక్కుల వల్ల అది సాధ్యపడటం లేదు. కాగా.. ఈ సినిమా నిజానికి సంక్రాంతికే విడుదల కావాల్సింది. కానీ సినిమాలోని రాజకీయ అంశాల కారణంగా సెన్సార్ బోర్డు సర్టిఫికేట్ ఇవ్వడానికి నిరాకరించింది. ఈ వివాదం మద్రాస్ హైకోర్టు వరకు వెళ్ళింది. ప్రస్తుతం నిర్మాత కెవిఎన్ ప్రొడక్షన్స్ ఈ సమస్యను పరిష్కరించుకోవడానికి రివైజింగ్ కమిటీని ఆశ్రయించింది. సెన్సార్ క్లియరెన్స్ రాకపోవడం వల్లే విడుదల ఆలస్యమవుతోంది. హెచ్. వినోద్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పూజా హెగ్డే, బాబీ డియోల్, మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించిన ఈ చిత్రం మే లేదా జూన్ నెలలో విడుదలయ్యే అవకాశం ఉంది.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన విజయ్ దేవరకొండ



టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ పెళ్లి పీటలెక్కబోతున్నారంటూ గత కొద్ది కాలంగా వార్తలు జోరందుకున్నాయి. కొన్నేళ్లుగా రష్మిక మందన్నతో ప్రేమలో ఉన్న ఆయన ఫిబ్రవరి 26న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో వీరిద్దరు పెళ్లి చేసుకోబోతున్నారని టాక్. పెళ్లి పనుల్లో బిజీగా ఉన్న విజయ్ దేవరకొండ, తాజాగా హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన వివాహానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ సీఎంకు శుభలేఖను అందించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి విజయ్‌ను అభినందించి, కాబోయే జంటకు ముందస్తు శు భాకాంక్షలు తెలిపారు. ప్రస్తుత సమాచారం ప్రకారం, ఈ జంట రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ వేదికగా ఒక చారిత్రక ప్యాలెస్‌లో ఫిబ్రవరి 26, 2026న వివాహ బంధంలోకి అడుగుపెట్టబోతున్నారు.

Printed and Published by Rayaparthi Bhanuprasad on be half Of Telugu galam
H.No: 1-6, Thammadapally-G, Guduru, PO: Thammadapalli 506316 , Jangoan , Telangana State,
Published at VARSHA PRUDHVI PUBLICATIONS & PRINTER GRAPHICS 3-63, Thanedharpalle, Ghanpur Station Mandal, Thanedharpalle 506143 Warangal ,Telangana State,
Rayaparthi Bhanuprasad TGTEL/25/A4366.